www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
03 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:323

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



లేక్ వ్యూ ప్రాజెక్టుతో
వాసవి గ్రూప్
ఐటీ కారిడార్‌లో లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ వాసవి సరోవర్
రేరా అనుమతులతో ఈ నెల 4న మార్కెట్ లోకి వస్తున్న భారీ ప్రాజెక్ట్
10లో



# జమిలి ఎన్నికలపై కేంద్రం కమిటీ..

**కమిటీకి ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్**

**-8 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు**

**-అధికార, ప్రతిపక్ష నేతలతో పాటు శాసన, న్యాయ, ఆర్థిక నిపుణులకు చోటు**

**-కమిటీలో అమిత్ షా, అధీర్ రంజన్ చౌదురి, గులాం నబీ ఆజాద్‌లు`**

**నేషనల్ బ్యూరో,విశాల భారతి:**
'ఒకే దేశం ఒకే ఎన్నికలు' సాధ్యాసాధ్యాల పరిశీలనకు.. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం.. మొత్తం 8 మంది సభ్యులను నియమించింది. అధికార, ప్రతిపక్ష నేతలతో పాటు.. శాసన, న్యాయ, ఆర్థిక నిపుణులకు చోటు కల్పించింది. సార్వత్రిక ఎన్నికలు.. ముందే జరుగుతాయనే ఊహాగానాలు మధ్య కేంద్రం చర్యలు మరింత ఆసక్తి కనబరుస్తున్నాయి. ఈ కమిటీకి ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నియమితులయ్యారు. కమిటీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదురి, రాజ్యసభ మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్ సభ మాజీ సెక్రటరీ జనరల్ డాక్టర్ సుభాశ్ సీ కశ్యప్, సీనియర్ అడ్వొకేట్ హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి ఉన్నారు. ఈ కమిటీ వెంటనే పని ప్రారంభించి

..మిగతా |2| లో



# నింగిలోకి ఆదిత్య ఎల్ 1

## నిప్పులు కక్కుతూ నింగిలోకి

## 11.50 నిమిషాలకు ఆకాశంలోకి..

## అన్ని దశలు దటుకొని వెళ్లిన రాకెట్

“


**దేశమంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన ఆదిత్య ఎల్ 1 మిషన్‌ని లాంచ్ చేసింది ఇస్రో. నిప్పులు కక్కుతూ నింగిలోకి దూసుకెళ్లింది ఈ రాకెట్. సరిగ్గా 11.50 నిముషాలకు రాకెట్ లాంచ్ అయింది. రెండు దశలు విజయవంతం అయినట్లు ఇస్రో ప్రకటించింది. ఆ తరవాత అన్ని దశలూ దాటుకుని వెళ్లింది ఆదిత్య ఎల్ 1 . చివరకు స్పేస్‌క్రాఫ్ట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయినట్టు వెల్లడించింది. ఆదిత్య ఎల్ 1 తన ప్రయాణాన్ని మొదలు పెట్టిందని తెలిపింది.**

# ఈనెల పోటీపరీక్షల షెడ్యూల్ విడుదల

**-టీఎస్‌పీఎస్సీ ప్రకటన**



**హైదరాబాద్,విశాల భారతి:** ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నిర్వహించాల్సిన పరీక్ష తేదీలను టీఎస్‌పీఎస్సీ ఖరారు చేసింది. సెప్టెంబర్ నెలలో జరగాల్సిన పోటీ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను శనివారం సాయంత్రం విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం.. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్షలను ఈ నెల 4, 5, 6, 8వ తేదీల్లో టీఎస్‌పీఎస్సీ నిర్వహించనుంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు సంబంధించి ఈ నెల 11వ తేదీన పరీక్ష నిర్వహించనున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం ఈ నెల 12, 13, 14, 20, 21, 22, 25, 26, 27,29వ తేదీల్లో పరీక్షలు నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది.



# చెల్లే చంపింది

- **దీప్తి హత్యకేసులో వీడిన మిస్టరీ**
- **బంగారం, నగదు దోచుకొనేందుకు ప్లాన్**
- **ప్రియుడితో కలిసి హత్య**
- **మర్డర్ కేసును చేధించిన పోలీసులు**

**విశాలభారతి, జగిత్యాల:** ఇటీవల కోరుట్లలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ దీప్తి హత్య కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అక్క హత్యకు కారణం చెల్లెలే అనే అనుమానాలున్నా.. ఆ విషయం నిర్థారణ అయ్యే వరకు అంతా సస్పెన్స్ గా మారింది. అయితే పోలీసులు ఎట్టకేలకు ఈ కేసు ఛేదించారు. చెల్లెలు చందన, ఆమె బాయ్ ఫ్రెండ్ ఉమర్ సహా మొత్తం ఐదుగురిని అరెస్ట్ చేశారు. జగిత్యాల ఎస్పీ భాస్కర్ ఈ కేసు వివరాలన్నీ మీడియాకు తెలియజేశారు.

**అసలేం జరిగింది..?**

జగిత్యాల జిల్లా కోరుట్లలో గతనెల 29న జరిగిన దీప్తి హత్య


..మిగతా |2| లో

# కేసీఆర్ కు ఎందుకంత తొందర

- **షెడ్యూల్ రాకముందే ఎన్నికల హడావుడి ఎందుకు?**
- **గజ్వేల్ ఏమైనా కేసీఆర్ జాగిరా?**
- **ఎవరినీ రానివ్వరా?**
- **బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి ఫైర్**



2



# త్వరలోనే నల్గొండ ఐటీ హబ్ ప్రారంభం..

**-ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్**

**వెబ్ డెస్క్,విశాల భారతి:** ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించాలన్న తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాలు అత్యంత వేగంగా కార్యరూపం దాలుస్తున్నాయని మంత్రి కేటీఆర్ అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, సిద్దిపేట, నిజామాబాద్ తర్వాత మరో ద్వితీయ శ్రేణి నగరమైన నల్గొండలో ఐటీ హబ్ ప్రారంభం కాబోతుందని తెలిపారు. మరికొద్ది వారాల్లోనే ఐటీ హబ్ ప్రారంభిస్తామని ఆయన ట్వీట్ చేశారు. అలాగే.. సింగపూర్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన భారత సంతతి వ్యక్తి ధర్మాన్ షణ్ముగరత్నానికి మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.



# వెంట నడిచిన వారందరికి న్యాయం

- **కేసీఆర్ ను గద్దె దించడమే లక్ష్యం... - విలీన చర్చలు తుది దశకు**
- **వైఎస్సార్ టీపీ చీఫ్ షర్మిల**

**హైదరాబాద్,విశాలభారతి:** కాంగ్రెస్‌తో పార్టీ విలీనం చర్చలు తుది దశకు వచ్చాయని వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్థంతి సందర్భంగా పంజాగుట్టలో ఆయన విగ్రహం వద్ద నివాళులు అర్పించారు షర్మిల. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన అంతం కావాలన్న విషయంపైనే సోనియా గాంధీతో చర్చలు జరిగాయని, చర్చలు కొలిక్కి వచ్చాయని అన్నారు. తమ పార్టీ కార్యకర్తలతో మాట్లాడి నిర్ణయాన్ని ప్రకటిస్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో 3800 కి మీ పాదయాత్ర చేశానని, అది

..మిగతా |2| లో



# కాంగ్రెస్ లోకి భారీగా బీఆర్ఎస్, బీజేపీ క్యాడర్


**పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఝాన్సీరెడ్డి**

**కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ స్థాయి రివ్యూ మీటింగ్**

**పాలకుర్తిలో కొత్త కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ప్రారంభం**

**మహబూబాబాద్ / తొర్రూర్/పాలకుర్తి, - విశాల భారతి :** పాలకుర్తి నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్‌కు, బీజేపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ భారీ షాక్‌తగులుతోంది. గత కొంత కాలంగా కాంగ్రెస్‌పార్టీలోకి క్యాడర్ చేరికల పర్వం షురూ కావడంతో అది శనివారం మరింత ఎక్కువగా జరిగింది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో 11వ వార్డుకు చెందిన మాజీ వార్డ్ మెంబర్ జంజీరాల మనోహర్ ఆయన సతీమణి శ్రావణి, తన అనుచర వర్గం 2వందల మంది, బీఆర్ఎస్ , బీజేపీ కార్యకర్తలు

..మిగతా |2| లో



# గోబ్యాక్ పల్లా

**విశాలభారతి, జనగామ:** జనగామలో పొలిటికల్ హీట్ రోజు రోజుకు పెరుగుతోంది. పల్లా వర్సెస్ ముత్తిరెడ్డి మధ్య పొలిటికల్ వార్ తీవ్ర స్థాయికి చేరుకున్నది. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, వారి వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. బీఆర్ఎస్ దళిత కార్యకర్తపై ఎమ్మెల్సీ పల్లా వర్గం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ శనివారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అనుచరులు జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తా వద్ద ఆందోళనకు దిగారు. గోబ్యాక్ పల్లా, దళిత ద్రోహి పల్లా అంటూ ఎమ్మెల్యే వర్గానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. అర్ధనగ్నంగా ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ పల్లాపై విమర్శలు ఎక్కుపెట్టారు. అమాయకులైన దళితులపై పల్లా రాజేశ్వర్ రెడ్డి కేసులు పెట్టించడం దారుణమన్నారు. దళితులపై కేసులు పెట్టడం అంటే సీఎం కేసీఆర్ నిర్ణయాలకు వెన్నుపోటు పొడవడమే అన్నారు. ఎస్సీలపై పెట్టిన కేసులకు బీఆర్ఎస్ పార్టీ తరపున శిరస్సు వంచి క్షమాపణలు కోరుతున్నానని ఎమ్మెల్యే అన్నారు. బీబీనగర్లో పల్లా రాజేశ్వర్రెడ్డి 284 మంది అభాగ్యుల పొట్ట కొట్టి భూకబ్జా చేశారని ఆరోపించారు. పల్లా అవినీతిని ఆధారాలతో సహా నిరూపిస్తానని ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వెల్లడించారు. సమైక్య రాష్ట్రంలో తీవ్రంగా నష్టపోయి పోరాటంతో తెలంగాణ సాధించుకున్నామని ముత్తిరెడ్డి అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణాలో దళితులపై దాడులు జరుగుతున్నాయని, తప్పనిసరి పరిస్థితుల్లో నిరసన తెలపాల్సి వస్తుందన్నారు. అన్నారు. దళితులు పడికిలి బిగించాలని, దాడులపై పోరాడాలన్నారు. మరోసారి దళితులపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని, క్షమించేది లేదన్నారు. ఇరువురు నేతల మధ్య సయోధ్య కుదర్చడానికి అధిష్టానం యత్నించినా ఫలితం లేకపోయింది. ఇద్దరి నేతల తీరు పార్టీకి తలనొప్పిగా మారిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు.

**సోషల్ మీడియాలో వార్**

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వర్గీయుల మధ్య సోషల్ మీడియాలో వార్ నడుస్తోంది. ఒకరిపై ఒకరు మాటల దాడి, విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ముత్తిరెడ్డి అనుచరుడు తిప్పారపు విజయ్పై పల్లా అనుచరుడు కేశిరెడ్డి రాకేశ్ రెడ్డి గురువారం రాత్రి జనగామ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రాఖీ పండుగ రోజు పల్లా పరువుకు భంగం కలిగించేలా విజయ్ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని ఆయన ఆరోపించారు. స్థానిక పోలీసులు విజయ్ని శుక్రవారం మధ్యాహ్నం స్టేషన్ కు పిలిపించి విచారణ చేశారు. వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టవద్దని హెచ్చరించి పంపించారు. రాఖీ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు హైదరాబాద్లోని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటికి వెళ్లి రాఖీ కట్టారు. అక్కడ పల్లా పేరుతో ఉన్న స్వీట్ బాక్సులను పలువురు లీడర్లకు పంచారని ముత్తిరెడ్డి వర్గీయులు ఆరోపిస్తున్నారు. ఇన్నాళ్లు జనగామ మహిళలు పల్లాకు గుర్తురాలేదా? పట్టభద్రుల ఓట్లతో గెలిచిన పల్లా ఏనాడూ జనగామకు రాలేదని ఆరోపించారు. సొంత అక్క భూమిని కబ్జాచేసిన ఆయనకు ఇప్పుడు ఆడబిడ్డలు గుర్తొచ్చారా? అంటూ తిప్పారపు విజయ్ పోస్టులు పెట్టాడు. ఈ నేపథ్యంలో అతనిపో పల్లా వర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విజయ్ స్పందించారు. తనపై పల్లా అనుచరులు కేసు పెట్టడం దళితులపై దాడి అన్నారు. దళితుడిని పోలీస్ స్టేషన్కు పిలిపించి మనోవేదనకు గురిచేయించినందుకు పల్లాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తనకు పల్లా వర్గం నుంచి ప్రాణ భయం ఉందని, టికెట్ రాక ముందే బెదిరింపులు ఉంటే తరువాత పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మరోవైపు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్ రెడ్డి పలుమార్లు ఫోన్ చేసి తనను బెదిరిస్తున్నారని విజయ్ ఆరోపించారు. తనకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

# కేసీఆర్ కు ందుకంత తొందర




**విశాలభారతి, హైదరాబాద్:** ఎన్నికల షెడ్యూల్ రాకముందే సీఎం కేసీఆర్కు అత్యుత్సాహం ఎక్కువైందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..''కుల సంఘాల పెద్దలు, వెనుకబడిన తరగతుల వారు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ హయాంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగలేదు.వారికి న్యాయం చేసే బాధ్యతను బీజేపీ తీసుకుంటుంది. గజ్వేల్ చూడటానికి వెళ్తే భయం ఎందుకు?గజ్వేల్ అభివృద్ధి జరిగితే, అక్కడికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వస్తే, దళితబంధు అందరికీ వస్తే కేసీఆర్కు భయం ఎందుకు పట్టుకుంది. గజ్వేల్ ఏమైన మీ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీనా..?గజ్వేల్ నిజాం రాసిచ్చినడా..? లేక ఒవైసీ రాసిచ్చినడా..?. ఇలాంటి చేష్టలను చేస్తే చూస్తు ఊరుకునేది లేదు. బీజేపీ ఆషామాషీ పార్టీ కాదని కేసీఆర్ గుర్తు పెట్టుకోవాలి.కేసీఆర్ పథకాలు అన్ని రివర్స్ కొడుతున్నయి. దళితబంధు, బీసీబంధు, అన్ని ఫెయిల్ అయ్యాయి. కేసీఆర్ టికెట్లు ఇచ్చిన ఎమ్మెల్యేలు దళిత బంధులో 30% కమీషన్ తీసుకున్నారు. తెలంగాణ విమోచన దినోత్సవన్ని ఘనంగా నిర్వహిస్తాం. తెలంగాణకు నిజాం నుంచి స్వేచ్ఛ వచ్చి 75 సంవత్సరాలు అవుతుంది. గ్రామగ్రామాన బీజేపీ తరపున నిర్వహిస్తాం'' అని కిషన్రెడ్డి పేర్కొన్నారు.




# అమెరికాలో బండికి ఘన స్వాగతం..

**-స్క్వేర్ బిల్ బోర్డులో ఎంపీ ఫొటో**

**వెబ్ డెస్క్,విశాల భారతి:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అమెరికా పర్యటనలో భాగంగా అక్కడి ప్రవాస భారతీయులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అట్లాంటాలో జరిగే ఆప్టా వార్షికోత్సవంలో బండి సంజయ్ పాల్గొని ప్రసంగించనున్నారు. తమ అభిమాన నాయకుడు అమెరికాలోని అట్లాంటాకు వచ్చిన సందర్భంగా స్టార్ హీరోల ప్రకటనలు, సినిమా ట్రైలర్లు మాత్రమే కనిపించే టైమ్స్ స్క్వేర్ బిల్ బోర్డులో బండి సంజయ్, నరేంద్ర మోదీ ఫొటోలు వేసి ప్రవాస భారతీయులు తమ అభిమానం చాటుకున్నారు. యూఎస్ పర్యటనలో నార్త్ కరోలినా, వర్జీనియా, న్యూజెర్సీ, వాషిగ్టన్ డీసీ, డల్లాస్ రాష్ట్రాల్లో ఆత్మీయ సదస్సులు నిర్వహించనున్నామని, బండి సంజయ్ను కలుసుకోవడం కోసం తెలంగాణ ప్రవాసులు ఆత్రుతతో ఎదరు చూస్తున్నారని బిల్ బోర్డు ఏర్పాటు దారుడు విలాస్ రెడ్డి జంబుల తెలిపారు. ఈ పర్యటనలో బండి పలు తెలుగు, తెలంగాణ ప్రవాస సంఘాలతో భేటీ అవుతారు. ఈ సమావేశాల్లో రాజకీయ, సినీ, సాహిత్య, వైద్య, వ్యాపార, సేవా, నాటక రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్నారు.

# నింగిలోకి ఆదిత్య ఎల్ 1



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

దేశమంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన ఆదిత్య ఎల్ 1 మిషన్ని లాంఛ్ చేసింది ఇస్రో. నిప్పులు కక్కుతూ నింగిలోకి దూసుకెళ్లింది ఈ రాకెట్. సరిగ్గా 11.50 నిముషాలకు రాకెట్ లాంఛ్ అయింది. రెండు దశలు విజయవంతం అయినట్టు ఇస్రో ప్రకటించింది. ఆ తరవాత అన్ని దశలూ దాటుకుని వెళ్లింది ఆదిత్య ఎల్ 1 . చివరకు స్పేస్క్రాఫ్ట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయినట్టు వెల్లడించింది. ఆదిత్య ఎల్ 1 తన ప్రయాణాన్ని మొదలు పెట్టిందని తెలిపింది. మొత్తం ప్రయోగ సమయం 53 నిముషాల వరకూ ఉండనుంది. ఆదిత్య ఎల్ 1 ని క్రమంగా లగ్రాంజ్ పాయింట్లోకి ప్రవేశపెట్టనుంది ఇస్రో. మూడు దశలూ విజయవంతం అయినట్టు శాస్త్రవేత్తలు ప్రకటించారు. ప్రస్తుతం కీలకమైన నాలుగో దశపై ఉత్కంఠ కొనసాగుతోంది. లగ్రాంజియన్ పాయింట్కి చేరుకున్న తరవాత వీఈఎల్ సీ సాయంతో అక్కడి నుంచి ఫొటోలు పంపనుంది ఆదిత్య ఎల్ 1 . రోజుకి 1,440 ఫొటోలు పంపుతుందని ఇస్రో ప్రకటించింది. ఈ ఫొటోల ద్వారా సూర్యుడిపై అధ్యయనం చేసేందుకు వీలవుతుంది. ఆదిత్య ఎల్ 1 లో అతి పెద్ద పే లోడ్ VELC. ఈ మిషన్ మొత్తంలో ఇదే అత్యంత కీలకం. ఇస్రోతో కలిసి ఈ పేలోడ్ని తయారు చేసింది. ఆదిత్య ఎల్ 1 నింగిలోకి దూసుకెళ్తున్న సమయంలో అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇస్రోకి ఆల్ ది బెస్ట్ చెప్పారు. చంద్రయాన్ 3 సక్సెస్ తరవాత చేపట్టిన మిషన్ కావడం వల్ల అందరిలోనూ భారీ అంచనాలు పెరిగాయి. సూర్యుడిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసే లక్ష్యంతో ఈ ప్రయోగం చేసింది ఇస్రో. చంద్రయాన్ 3 లో ఉన్నట్టే...ఈ ప్రయోగంలోనూ ఎన్నో సవాళ్లున్నాయి. వాటన్నింటినీ దాటుకుని గమ్యస్థానానికి చేరుకుంటుందని ఇస్రో సైంటిస్ట్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మిషన్లో అత్యంత కీలకమైన లగ్రాంజ్ పాయింట్ని చేరుకోడానికి 125 రోజుల సమయం పట్టనుంది.





# కాంగ్రెస్ లోకి భారీగా
# బీఆర్ఎస్, బీజేపీ క్యాడర్

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ తొర్రూర్ పట్టణం గత తొమ్మిదేండ్లలో ఏమాత్రం అభివృద్ధి చెందలేదని, కాంగ్రెస్ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఝాన్సీరెడ్డిని గెలిపిస్తే సాధ్యమవుతుందన్నారు. మనోహర్తో పాటు జంజీరాల ఉపేందర్, మార్గం ఉపేందర్, రెడ్డబోయిన రవి సంపత్, రాజు, సురేష్, అరుణ, సంధ్య, సమ్మక్క, పద్మ, సోమలక్ష్మి తదితరులు పార్టీ క్యాంప్ఆఫీస్ లో చేరారు.

**పాలకుర్తి మండల కేంద్రంలో..**

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని జనగామ- పాలకుర్తి హైవే పక్కన నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జి ఉత్తమ్ రావు, సిరిసిల్ల మాజీ ఎంపీ రాజయ్య, దొమ్మాటి సాంబయ్య , బంద్రు శోభారాణి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. మాజీ డీసీసీబీ చైర్మన్, పాలకుర్తి నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ" రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు అందరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రతి డిక్లరేషన్ ను పథకాలను ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని ప్రజలు ఇంటికి పంపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరైనా సరే భారీ మెజార్టీతో గెలిపించి పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,పెద్ది కృష్ణమూర్తి, ధరావత్ సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వెంట నడిచిన వారందరికి న్యాయం

**మొదటిపేజీ తరువాయి**

ఒక యజ్ఞంలా పాదయాత్ర సాగిందని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, ప్రతి మాట తుంగలో తొక్కాడని విమర్శించారు. తెలంగాణ ఖజానా దోచుకున్నారని అన్నారు. పంది కొక్కులా రాష్ట్ర సంపద తిన్నాడని దుయ్యబట్టారు. కేవలం కుటుంభం కోసమే రాష్ట్రం తెచ్చుకున్నట్లు ఉందని ఫైర్ అయ్యారు. రాష్ట్రం మొత్తం అమ్మేస్తున్నారని, 30 వేల ఎకరాలు అమ్మేశాడని ఆరోపించారు. ఎన్నికలు వచ్చాయి కాబట్టి కర్ణుడు నిద్ర లేచాడని సేటైర్లు వేశారు.కొంత మంది వల్ల పార్టీ లీడర్లు తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నేను నిలబడతా.. కార్యకర్తలనూ నిలబెడతానని పేర్కొన్నారు. వైఎస్ జగన్ ఆస్తుల కేసులో వైఎస్ఆర్ పేరు చేర్చడం రాహుల్, సోనియా తెలియక చేసిన పొరపాటుగా షర్మిల పేర్కొన్నారు. ఈ విషయంలో వారు రియలైజ్ అయ్యారు. ఇలాంటప్పుడు మనం క్షమించాలా.? వద్దా.? అంటూ షర్మిల ప్రశ్నించారు. వైఎస్ఆర్పై తమకు అపారమైన గౌరవం ఉందని సోనియా, రాహుల్ చెప్పారని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. అలాంటిది తాము వైఎస్ కుటుంబానికి ఎందుకు ద్రోహం చేస్తామని ప్రశ్నించారు. వైఎస్సార్ లేనిలోటు ఈరోజుకు కూడా తమకు తెలుస్తోందని వారు అన్నట్లు షర్మిల పేర్కొన్నారు. పాలేరులో పోటీ అంశం త్వరలోనే వెల్లడిస్తానని వైఎస్ షర్మిల చెప్పారు.

# ఎమ్మెల్యే 'మంచిరెడ్డి' భూబాగోతాలపై ప్రజాకోర్టు

- **పీసీసీ నాయకుడు చిలుక మధుసూదన్రెడ్డి ఫైర్**



**విశాల భారతి, స్టేట్బ్యూరో:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేస్తున్న భూ బాగోతాల పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా కోర్టును ఏర్పాటు చేస్తామని పీసీసీ రాష్ట్ర నాయకుడు చిలుక మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాకోర్టులోనే ఎమ్మెల్యే పై చార్జిషీట్ వేస్తామన్నారు. మంచాల మండలంలో ఆకుల రాజయ్య ,సత్యం రామలింగరాజు కు సంబంధించిన భూ వ్యవహారంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుమారుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి భూబకాసురుడి పాత్ర పోషిస్తున్నారని కాంగ్రెస్నేతలు ఆరోపించారు. శనివారం ఆయన మంచాలలో మీడియాతో మాట్లాడుతూ దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల భూములు కబ్జా చెయ్యాలని చూస్తే మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి చేతులకు బేడీలు పడడం ఖాయమన్నారు. ఇబ్రహీంపట్నం సీనియర్నాయకులు టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్ రెడ్డి రంగారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు ఊరుకోబోవని, కిషన్ రెడ్డి తనయుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి అలియాస్ ఎలుగు బంటి పై తిరగబడి తరిమికొట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం మంచాల మండలం కేంద్రం లో భూ కబ్జా దారుడు మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి అలియాస్ ఎలుగు బంటి పై నిప్పులు చెరిగిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జడ్పీటీసీ భూపతిగళ్ళ మహిపాల్ , చిలుక మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రాచర్ల వెంకటేశ్వర్లు, మంకాల దాసు, హన్మంతు రెడ్డి, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలు కీలుబొమ్మలు

- **అధిష్ఠానం చెప్పినట్టు వినాల్సిందే..**
- **ఆత్మగౌరవం తాకట్టు**
- **గతంలో ఢిల్లీలో బానిసలు**
- **ఇప్పుడు బెంగళూరుకు..**
- **బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్**



**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ నేతలు అధిష్టానం చేతిలో కీలుబొమ్మలంటూ బీఆర్ఎస్ విమర్శలు చేస్తుంటుంది. బీజేపీ పరిస్థితి కూడా దాదాపుగా అదే. అయితే కాంగ్రెస్ విషయంలో కుమ్ములాటలు, అంతర్గత కలహాలు మరీ ఎక్కువగా బయటకు కనపడుతుంటాయి. ఆ పేచీలను తీర్చుకోడానికి కూడా వారు ఢిల్లీ గుమ్మం తొక్కాల్సిందే. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ లో జరుగుతున్న పరిణామాలపై ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్లో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టుపెడుతున్నారంటూ మరోసారి మండిపడ్డారు.అప్పట్లో ఢిల్లీలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టేవారని, ఇప్పుడు కూడా అదే చేస్తున్నారని కాకపోతే వయా బెంగళూరు ఈ రాజకీయాలు నడుస్తున్నాయని వ్యంగ్యాస్త్రాలు విసిరారు కవిత. కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కలసి ఉన్న ఫొటోను ఆమె తన ట్వీట్కి జతచేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఢిల్లీ గల్లీలలో మోకరిల్లడం అంటూ సెటైర్లు పేల్చారు.

**తెలంగాణపై డీకే ముద్ర..**

ఇటీవల కాలంలో తెలంగాణ కాంగ్రెస్ పై డీకే శివకుమార్ ప్రభావం ఎక్కువగా కనపడుతోంది. కర్నాటకలో కాంగ్రెస్ ని అధికారంలోకి తేవడానికి డీకే తీవ్రంగా కృషి చేసి ఫలితం సాధించారు. ఆయన మార్కు రాజకీయం ఇప్పుడు తెలంగాణలో కూడా చూపెట్టాలనుకుంటున్నారు. ముందుగా షర్మిలకాంగ్రెస్ మధ్య డీల్ కుదిర్చారు. ఇప్పుడు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్ తో మంతనాలు జరుపుతున్నారు. ఈ క్రమంలో డీకేరేవంత్ భేటీపై కవిత సెటైర్లు వేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు మోకరిల్లడం మాత్రం మరచిపోలేదని, కానీ ఇప్పుడు ఆ వ్యవహారం అంతా వయా బెంగళూరు జరుగుతోందన్నారు.

# జమిలి ఎన్నికలపై కేంద్రం కమిటీ..

**మొదటిపేజీ తరువాయి**

వీలైనంత త్వరగా సిఫార్సులు చేయనుంది. ఈ కమిటీ సమావేశాలకు న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరుకానున్నారు. ఇక న్యాయశాఖ కార్యదర్శి నితేన్ చంద్ర.. ఈ కమిటీకి సెక్రటరీగా వ్యవహరిస్తారు. ఈ జమిలి ఎన్నికలు నిర్వహించడానికి.. ప్రజాప్రతినిధుల చట్టంతో పాటు ఇంకా ఏఏ చట్టాలు, నిబంధనలను సవరించాలో అనే అంశాలను పరిశీలించి సిఫారసు చేస్తుంది. దీంతో పాటు ఈ సవరణలకు రాష్ట్రాల ఆమోదం అవసరమో లేదో అన్న విషయం కూడా తేల్చనుంది. ఇక, హంగ్ ఏర్పడినప్పుడు, అవిశ్వాస తీర్మానం, ఫిరాయింపులు వంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు అవసరమయ్యే పరిష్కారాలను కూడా కమిటీ విశ్లేషించి సిఫారసు చేయనుంది. లా కమిషన్ 170వ నివేదిక, 2015 డిసెంబరులో ప్రజా వినతులు, న్యాయ విభాగపు.. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 79వ నివేదిక ఒకే దేశం, ఒకే ఎన్నికను సిఫారసు చేశాయని కేంద్ర న్యాయశాఖ తన ఆదేశాల్లో తెలిపింది. ఈ సిఫారసుల మేరకు లోక్సభ, రాష్ట్రాల అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అంశంపై.. ప్రస్తుతం ఉన్న రాజ్యాంగ నిబంధనలు మేరకు అధ్యయనం చేయాలని పేర్కొంది.

# చెల్లే చంపింది

**మొదటిపేజీ తరువాయి**

సంచలనంగా మారింది. తల్లిదండ్రులిద్దరూ హైదరాబాద్ వెళ్లిన సమయంలో ఇంట్లో అక్క దీప్తి, చెల్లెలు చందన ఇద్దరే ఉన్నారు. అక్క దీప్తి సాఫ్ట్వేర్ ఇంజినీర్ గా పనిచేస్తూ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తోంది. చెల్లెలు చందన బీటెక్ చదువుతూ డిటైన్డ్ అయింది. హత్య జరిగిన రోజు రాత్రి ఇద్దరితో తల్లిదండ్రులు ఫోన్లో మాట్లాడారు, తెల్లవారిన తర్వాత ఇద్దరి ఫోన్లూ పనిచేయకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెంది పక్కింటివారికి ఫోన్ చేయగా దీప్తి హత్య వెలుగులోకి వచ్చింది. తల్లిదండ్రులు ఇంటికి వచ్చి చూస్తే దీప్తి శవం ఇంట్లో ఉంది, చందన మిస్ అయింది. దీంతో ఈ కేసు సంచలనంగా మారింది. వారి ఇంట్లో ఖాళీ మద్యం సీసాలు కనిపించడంతో మరిన్ని అనుమానాలు మొదలయ్యాయి. అక్కను చంపి చెల్లెలు తన ప్రియుడితో వెళ్లిపోయిందనే పుకార్లు చివరకు నిజమయ్యాయి.

**పారిపోతూ, ప్రాణం తీశారు..**

తల్లిదండ్రులు లేని సమయంలో అక్కకు తెలియకుండా నగలు, నగదు, ప్రియుడితో కలసి పారిపోవాలని చూసించి చందన. అయితే ఆ ప్రయత్నం విఫలమైంది. అక్కని మద్యం మత్తులో ఉంచగలిగింది కానీ, చందన ప్రియుడు ఉమర్ నగలు తీసుకెళ్లడం ఆమె గమనించింది. దీంతో ఆమె నోటికి ప్లాస్టర్లు వేసి, చున్నీతో ఆమెను కట్టిపడేసి గందరగోళం చేశారు. దీంతో ఆమె చనిపోయింది. చెల్లెలు, ఆమె ప్రియుడు ఉమర్ కదలికలను కోరుట్ల పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల్లో పసిగట్టిన పోలీసులు కేసుని ఛేదించారు. ఇందులో ఉమర్ కుటుంబ సభ్యుల పాత్ర, మరో వ్యక్తి ప్రమేయం కూడా ఉందని తేల్చారు.



# పవన్ కల్యాణ్ బర్త్‌డే వేడుకలను నిర్వహించిన మెగా పవర్ యువసేన

**మహబూబాబాద్ / తొర్రూర్, విశాల భారతి:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఏషియన్ రామకృష్ణ థియేటర్ నందు ప్రముఖ నటుడు శ్రీ కొణిదెల పవన్ కల్యాణ్ 53 వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ తొర్రూరు డివిజన్ అధ్యక్షులు పస్తం లక్ష్మణ్,గౌరవ సలహాదారులు అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,జక్కుల శంకర్ ప్రసాద్,గట్ల సతీష్, మహమ్మద్ మాలిక్, వేర్పుల మహేందర్,రాయిషెట్టీ రాజశేఖర్,అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి,సిరిపాటి ముకేశ్, జాటోత్ నరేష్ ,చింతల మధుకర్, వెంకటేష్,పోరండ్ల సందీప్, చింతల సందీప్, చందర్ నవాజ్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించండి

- సింగరేణి, విజయవాడ రైలు సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలి
- కేంద్రాన్ని నిలదీయాల్సిన ఎంపీలు, సీఎంలు మొద్దు నిద్ర పోతున్నారా..?
- రైల్వే శాఖకు రూ. వెయ్యి కోట్ల ఆదాయం ఇస్తున్న కొత్తగూడెం ఆఫీసర్లపై నిర్లక్ష్యం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం, విశాల భారతి :** కొత్తగూడెం, మణుగూరు స్టేషన్ల నుంచి రద్దు చేసిన నాలుగు రైల్వే సర్వీసులను తక్షణమే పునరుద్ధరించి ప్రజల ప్రయాణ కష్టాలు తీర్చాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. భద్రాచలం రోడ్(కొత్తగూడెం) మణుగూరు రైల్వే స్టేషన్ల నుంచి రద్దు చేసిన సింగరేణి, విజయవాడ, డోర్నకల్, కాజీపేట రైళ్ళను పునరుద్దరించడంతోపాటు తిరుపతి, కొవ్వూరు రైల్వే సర్వీసులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిదిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ రైళ్ల రద్దుతో సింగరేణి కార్మిక కుటుంబాలు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవర్గాలు, సామాన్యులు, పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. రైళ్లు రద్దు చేసి నెలలు గడుస్తున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని విమర్శించారు. రైళ్ల రద్దుపై ఈ ప్రాంత ఏంపీలు, ఎమ్మెల్యేలు గొంతు విప్పాలని డిమాండ్ చేశారు. రైళ్లను, రైల్వే స్టేషన్లను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే విషయంలో దూకుడు ప్రదర్శిస్తున్న కేంద్రం వాటిని అభివృద్ధి చేయడంలో శ్రద్ధలేదన్నారు. కరోనా సాకుతో వందలాది రైల్వే సర్వీసులను రద్దు చేసి ఇప్పటికీ ఆ రద్దును కొనసాగిస్తుంటే ఇక్కడి ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్లయినా లేదని విమర్శించారు. కేంద్రంతో లాలూచి పడి, స్వప్రయోజనాలకోసం మోడీ ముందు మోకరిల్లుతున్నారే తప్ప ప్రజల కష్టాలను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం, మణుగూరు రైల్వే స్టేషన్ల నుంచి సింగరేణి, విజయవాడ, ఖాజీపేట, డోర్నకల్ తదితర రైళ్ళను రద్దు చేసి నెలలు గడుస్తున్నప్పటికి ఎంపీలు, ఎమ్మెల్యేలు నోరుమెదపరెందుకని ప్రశ్నించారు. భద్రాచలం రోడ్ స్టేషన్ ద్వారా రైల్వే శాఖకు బొగ్గురవాణా, ప్రజారవాణా ద్వారా ఏడాదికి రూ. వెయ్యి కోట్లకుపైగా ఆదాయం సమకూరుతోందని, పెద్ద మొత్తంలో ఆదాయం దండుకుంటున్న రైల్వే శాఖ స్టేషన్ అభివృద్ధి, రైళ్ళ పునరుద్ధరణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. రైళ్ళను పునరుద్ధరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం రైల్వే అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వై. శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కె. జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, గెద్దాడు నగేష్, గనిగండ్ల వీరస్వామి, భూక్య శ్రీనివాస్, ఎస్ కె. ఫహీమ్, నాయకులు మాచర్ల శ్రీనివాస్, చింతాల రాజు, పోగుల కోటేశ్వరరావు, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, సందెబోయిన శ్రీనివాస్, అబ్బులు, విజయలక్ష్మి, షాహీన్, ఖయ్యూమ్, షమీమ్, బాగం మహేశ్వరావు, బత్తుల నాగరాజు, నర్సింహారావు, కత్తెర రవీందర్, కొచ్చెర్ల జోసఫ్, రాచర్ల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయం

- సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**మణుగూరు, విశాల భారతి:** మణుగూరు పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదర్శ్ నగర్ మామిడి తోట ఏరియా కు చెందిన కాంగ్రెస్ పార్టీ చెందిన సుమారు 50 కుటుంబాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీలో చేరిన వారికి అనంతరం ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు, సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని ప్రజలు విశ్వసిస్తున్నారని , రాష్ట్రంలో మరోసారి బిఆర్ఎస్ దే అధికారమని అన్నారు
తొమ్మిదిన్నర ఏండ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు, పాత కొత్త ని తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. 22 ఏండ్ల చరిత్ర ఉన్న బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారడంతో పాటు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తూ జాతీయ రాజకీయాలలో తనదైన ముద్ర వేసింది అని పేర్కొన్నారు .ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు వీడి భూముల్ని సస్యశ్యామలమవుతున్నాయని చెప్పారు. రైతుబంధు రైతు బీమా 24 గంటల ఉచిత విద్యుత్ వంటి విప్లమాత్మక పథకాలు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తాయని వారు తెలిపారు. దళితుల సమగ్ర అభివృద్ధికి ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశానికి దిక్సూచిగా నిలిచింది అన్నారు, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని గ్రామాలలో సిసి రోడ్లు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారని గుర్తు చేశారు. ఎవరెన్ని మాయ మాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరా అన్నారు. రాష్ట్రంలో మూడోసారి ముచ్చటగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను గడపగడపకు వివరించాలని సూచించారు.



# ఎస్సై పై ఎస్పీకి కంప్లైంట్ చేసిన ప్రియదర్శిని

**చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**నకిరేకల్, విశాల భారతి:** డీసీ ఎంహెచ్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ కి మద్దతుగా సూర్యాపేట వెళ్తున్న క్రమంలో సూర్యాపేట రూరల్ పోలీసులు అమానుషంగా వ్యవహరించారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని సూర్యాపేట జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని మేడి మాట్లాడుతూ రూరల్ పోలీసులు మమ్మల్ని సంఘ విద్రోహ శక్తులుగా ట్రీట్ చేస్తూ, మహిళ అని కూడా చూడకుండా నాపట్ల, మా కార్యకర్తల పట్ల దురుసుగా ప్రవర్తించి నా మనోస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన తీరు ఖండిస్తున్నానని సూర్యాపేట రూరల్ ఎస్ఐ నాతోటి 20మంది అనుచరుల ను వేరే చోట పెట్టి దాదాపు 10 గంటలకు పైగా నన్ను ఒక్కదాన్నే అర్వపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. ఇదేనా మీ "ఫ్రెండ్లీ పోలీసింగ్" అని ఎద్దేవా చేశారు. నా వ్యక్తిగత కెమెరాను కూడా బలవంతంగా లాక్కుని అందులో ఉన్నటువంటి డేటా ను దౌర్జన్యంగా తీసేయడం వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే అని అన్నారు. అధికారం ఎప్పుడూ ఒక్కరి చేతిలో ఉండదని గుర్తుంచుకోవాలని అన్నారు. నన్నే ఇంత ఇబ్బందులకు గురి చేస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని వాపోయారు. రూరల్ సిఐ, ఎస్ఐల మీద తక్షణమే చర్యలుతీసుకోవాలని సూర్యాపేట ఎస్పి ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ సూర్యపేట జిల్లా సీనియర్ నాయకులు దాసరి శ్రీను,బీఎస్పీ సూర్యాపేట నియోజక వర్గ అధ్యక్షులు స్టాలిన్ అంబేద్కర్, జాజిరెడ్డిగూడెం మండల ధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్ , నకిరేకల్ నియోజక వర్గ అధ్యక్షుడు గద్దపాటి రమేష్, నకిరేకల్ మహిళ కన్వీనర్ మర్రి శోభ, కేతేపల్లి మండల ప్రెసిడెంట్ విజయ్, మేడి కృష్ణ, యోగి, సంతోష్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్‌ఫండ్

**ఎమ్మెల్యే నోముల భగత్**




**హలియా, విశాల భారతి:** నిరుపేద ప్రజలకు సీఎం సహాయనిధి పథకం కొండంత అండ అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. నిడమనూరు మండలం, వంగాల గూడెం గ్రామానికి చెందిన సింగం సుజాత కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.1,50,000 విలువ గల చెక్కు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద ప్రజలకి అత్యవసర పరిస్థితుల్లో సీఎం సహాయనిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.



# సమస్యల వలయంలో 'పటేల్' నగర్

**నిత్యం సతమతమవుతున్నామంటూ ఆవేదన**

**కోదాడ, విశాల భారతి:**
కోదాడ పట్టణంలోని 8, 30 వార్డుల మధ్యలో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్ వాసుల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు అధికారులను కోరారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని వార్డులో సమస్యలను పరిశీలించారు. రెండు వార్డుల మధ్యలో ఉండటంతో తమను ఎవరు పట్టించుకోవడంలేదని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో మరుగునీరు రోడ్లపైకి వచ్చి కాళీ ప్లాట్లలో చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులు అధికంగా వ్యాప్తి ఉన్నాయని అన్నారు. త్రాగు నీటి కోసం వేసిన పైపులైన్ రెండు మూడు రోజులకే లీకేజీలు ఏర్పడి రోడ్లు మొత్తం బురదమయం కావడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు సరిగా లేకపోవడంతో సింగల్ ఫేస్ కరెంటుతో ఇంట్లో గృహ ఉపకరణాలు, మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని ఈ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పత్తిపాక జనార్ధన్ వర్మ, తిప్పని పురుషోత్తం, సూరి, నాగేశ్వరరావు, సతీష్ రెడ్డి, చందా సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి, గుండ్ల శ్రీధర్, చౌదరి, సాయిబు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలులో వస్త్రమహల్‌ను ప్రారంభించిన నటి రెజీనా

**హాజరైన సాహితీ శేఖర్, ఎమ్మెల్యేలు హఫీజ్ ఖాన్, రాంభూపాల్ రెడ్డి**

**కర్నూల్, విశాల భారతి :** కర్నూలులోని అబ్దుల్లాఖాన్ ఎస్టేట్‌లో 'వస్త్రమహల్' వస్త్రదుకాణాన్ని ప్రముఖ నటి రెజీనా కెసాండ్రా శనివారం ప్రారంభించారు. ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ కుమార్తె, ప్రముఖ డాన్సర్ సాహితీ శేఖర్, గౌరవ కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, గౌరవ పాణ్యం ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి కూడా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వస్త్రాభిమానులు అందరూ సకుటుంబంగా విచ్చేసి వస్త్రమహల్‌లోని సంప్రదాయ, పాశ్చాత్య దుస్తులను చూసి ఆనందించాలని రెజీనా, సాహితీ శేఖర్ కోరారు. ఈ సందర్భంగా రెజీనా కెసాండ్రా మాట్లాడుతూ, ''ఈరోజు వస్త్రమహల్ ప్రారంభోత్సవానికి కర్నూలుకు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇంత పెద్ద షోరూం వెంకటేశ్, రమణ ఇక్కడ ఓపెన్‌చేయడం ఎంతో సంతోషకరమన్నారు. కుటుంబ వస్త్ర షోరూంను చూస్తుండటం ఇది మొదటి సారి అని రెజీన చెప్పారు. మొత్తం కుటుంబం కోసం అన్నిరకాల అందుబాటు ధరల్లో కావల్సిన వస్త్రాలు ఇక్కడ ఉన్నాయి. పెళ్లిళ్లకైతే ఇది వన్ స్టాప్ షాప్ అని చెప్పుకోవచ్చు అని రెజీనా చెప్పారు. తాను ఇక్కడ చూసిన ఒక చీర చాలా ఖరీదు ఉంటుందనుకున్నాను గానీ, చాలా అందుబాటు ధరలో ఉంది. సాహితీ శేఖర్ మాట్లాడుతూ, ''కర్నూలులో వస్త్రమహల్ గ్రాండ్ ఓపెనింగ్ చాలా బాగుంది. ఇక్కడ ప్రతి ఒక్క పీస్ .. చీరలు, లెహంగాలు, అన్నీ చాలా బాగున్నాయి. వీటి క్వాలిటీ , రిచ్ నెస్ చాలా బాగున్నాయి. భారతదేశం నలుమూలల నుంచి వీటిని తీసుకొచ్చారు. ఇది ఒకరకంగా భారతీయ సంస్కృతి, ఆధునికతల కలబోతగా కనిపిస్తోంది. ఇక్కడ ఇలాంటి షోరూం రావడం చాలా బాగుంది. ఈ పరిసర ప్రాంతాల వాసులందరూ తప్పనిసరిగా ఇక్కడకు రండి.. థాంక్యూ'' అని చెప్పారు. పురుషులు, మహిళలు, పిల్లలు.. ఇలా సకుటుంబ సపరివార సమేతంగా విచ్చేసి, అందరికీ కావల్సిన అన్ని రకాల వస్త్రాలను ఇక్కడ కొనుక్కునే అవకాశం ఉంటుంది. ఇక్కడ అత్యంత నాణ్యమైన, మన్నికైన, అందమైన దుస్తులు అన్ని వర్గాల వారికీ అందుబాటు ధరల్లో ఉంటాయి. ఆత్మవిశ్వాసం, మంచి స్టైల్ కలగలిసిన దుస్తులను ఇక్కడ ఎంపిక చేసుకుని మరీ తీసుకోవచ్చు. అందుబాటులోనే లగ్జరీ వస్త్రాలు పొందగలగడం వస్త్రమహల్ ప్రత్యేకత అని నిర్వాహకులు చెప్పారు.



# కాంగ్రెస్ కమీషన్ల ప్రభుత్వం అయితే.. బీఆర్ఎస్ వాటాల సర్కార్ అయింది.

- గజ్వేల్‌కు వెళతామంటే కేసీఆర్‌కు భయం ఎందుకు
- రాబోయే కాలంలో బీజేపీలో భారీ ఎత్తున చేరికలు
- ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఫైర్

**హైదరాబాద్,విశాల భారతి:** గజ్వేల్ నియోజకవర్గంలోని ల్యాండ్ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం కామారెడ్డి నుంచి గజ్వేల్‌కు బీజేపీ నేత రమణారెడ్డి ఆధ్వర్యంలో వెళుతున్న వారిని అప్రజాస్వామికంగా అరెస్ట్ చేశారని కిషన్ రెడ్డి ఖండించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో.. సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాబోయే కాలంలో బీజేపీలో భారీ ఎత్తున చేరికలు ఉండబోతున్నాయని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. గతంలో బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగలేదని.. ఆ బాధ్యత బీజేపీ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే బీఆర్ ఎస్ ప్రభుత్వం బీజేపీ నేతలను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. కామారెడ్డి నేతలు గజ్వేల్‌కు వెళతామంటే కేసీఆర్‌కు భయం ఎందుకు అని ప్రశ్నించారు. గజ్వేల్‌లో సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తే.. భీతి ఎందుకని నిలదీశారు. వచ్చే ఎన్నికల్లో రైతులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేతలందరూ అన్నింట్లో కమీషన్‌లు, వాటాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ ప్రభుత్వం అయితే.. బీఆర్ఎస్ వాటాల ప్రభుత్వం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 17 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన ఉత్సవాలు రాష్ట్రంలో నిర్వహిస్తామన్నారు. ఇతర పార్టీల్లో పని చేసిన చాలా మంది ఇటీవలి కాలంలో బీజేపీలో భారీ ఎత్తున చేరుతున్నారని ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా చాలా మంది చేరబోతున్నారన్నారు. ఇటీవల మీడియాలో కొందరు అనేక వార్తలు కావాలని రాస్తున్నారని.. ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జెండా ఎగురవేసేది బీజేపీనే అని ఆయన స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్‌కు ఓటేస్తేనే ప్రభుత్వ పథకాలు..

## డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ సంచలన వ్యాఖ్యలు

**తెలంగాణ బ్యూరో,విశాల భారతి:** బీఆర్ఎస్ నేత, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఓ సభలో ప్రసంగించిన ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. తమకు ఓటు వేసిన వారికే పథకాల్లో చోటు వుంటుందన్నారు. అయితే రెడ్యా నాయక్ ప్రసంగానికి కొందరు యువకులు అడ్డు తగిలారు. వెంటనే స్పందించిన పోలీసులు వారిని అదుపు చేశారు. కాగా.. డోర్నకల్ నియోజకవర్గం అధికార బీఆర్ఎస్‌లో రాజకీయం వేడెక్కింది. మంత్రి వర్సెస్ ఎమ్మెల్యేగా రాజకీయ పరిస్థితులు మారాయి. డోర్నకల్‌లో పోటీకి సంబంధించి మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌లు చేస్తున్న గులాబీ పార్టీ శ్రేణుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాట్లాడుతూ.. సీటు కోసం గుంట నక్కలు కూర్చొని ఉన్నాయని కామెంట్ చేశారు. అయితే కేసీఆర్ మాత్రం డోర్నకల్ నుంచి రెడ్యా నాయక్‌కే మరోసారి అవకాశం కల్పించారు.







# గడప గడపకు పిల్లుట్ల రఘు సేవలు

- పలు సేవా కార్యక్రమాలలో ఓజో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు పిల్లుట్ల వీరయ్య
- సత్తెమ్మ ముత్యాలమ్మ విగ్రహా ప్రతిష్ట

**హుజూర్ నగర్,విశాలభారతి:** గడపగడపకు పిల్లుట్ల రఘు సేవలు అందుతున్నాయని భవిష్యత్తులో కూడా అందుతాయని పిల్లుట్ల రఘు తండ్రి ఓజో ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు పిల్లుట్ల వీరయ్య అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో సత్తెమ్మ తల్లి మరియు ముత్యాలమ్మ తల్లి దేవతల విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హుజూర్ నగర్ కి కాబోయే ఎమ్మెల్యే పిల్లుట్ల రఘు కి బదులుగా ఆయన తండ్రి ఓజో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు పిల్లుట్ల వీరయ్య ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంఛార్జి కుక్కల వెంకన్నతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లుట్ల వీరయ్య, కుక్కల వెంకన్నలు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని కులాల వారు కలిసి చేసుకునే పండగ ప్రతి గ్రామంలో కూడా సత్తెమ్మ ముత్యాలమ్మ పండగలు జరుపుకుంటారని సన్నాయి మేళాలతో వేడుకలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భారీ ఊరేగింపుతో ర్యాలీ నిర్వహించి సంబరంగా జరుపుకోవడం, మాకు ఘనంగా స్వాగతం పలకడం చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో రఘు కు ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని మీ భవిష్యత్తు మార్చి చూపిస్తాడని అన్నారు. గడప గడపకు పిల్లుట్ల రఘు సేవలు భవిష్యత్తులో కూడా అందుతాయని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హుజూర్ నగర్ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గరిడేపల్లి మండలం కుతుబ్బపురం గ్రామములో జరిగినా కాటమయ్య గుడి వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కకునురి శివ రెడ్డి, మన్నెం వేణు, పాల్వాయి మధు, భూక్యా మహేష్ నాయక్, వానపట్ల నగరజు, పిల్లుట్ల సునీల్, వినయ్ గౌడ్, అనీల్ గౌడ్, నాగరాజు యాదవ్, మహేష్, జంగం నరేష్, రజాక్, రఫీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

**ప్రచారంలో దూసుకుపోతున్న నాతరీ స్వామి**

**బెల్లంపల్లి,విశాలభారతి:** బెల్లంపల్లి మండలం లోని, చంద్రవెల్లి చాకేపల్లి గ్రామాలలో నాతరీ స్వామి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంకి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని స్వామి తెలిపారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో పల్లెల అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. ప్రభుత్వంతో ఏ ఒక్క పేదవాడికి మేలు జరగలేదని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, ఓ బి సి చైర్మన్ బండి ప్రభాకర జిల్లా ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ తొంగల మల్లేష్ బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల్ ప్రెసిడెంట్ బాకం మల్లేష రోడ్డ శ్యామ దాసరి విజయ దూడ మహేష జంగంపల్లి శ్రీనివాస మరియు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ భక్తి కల్గిస్తున్న నా దేశం నా మట్టి

**బెల్లంపల్లి,విశాలభారతి:** ఆజాది కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నా దేశం నా మట్టి కార్యక్రమం అందరిలో దేశ భక్తిని కలిగిస్తున్నదనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. ఈ రోజు మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జె పి నాడ్డ పిలుపు మేరకు కన్నెపల్లి మండలం లోని సుర్జపూర్ గ్రామంలో మండల అధ్యక్షులు రామయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఏమాజి, జిల్లా కార్యదర్శి గోవర్దన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి జాతీయ జెండాలు చేత బట్టి, కలుషం చేబూని ఇంటింటికి వెళ్లి మట్టిని సేకరించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల గురించి, దేశ భక్తి గురించి ప్రజలకు వివరించారు. భారత్ మాతకి జై అంటూ నినాదాలిస్తు ఉత్సాహంగా మట్టి సేకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# చేయూత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణి

**బెల్లంపల్లి, విశాలభారతి:** మంచిర్యాల జిల్లా కాసిపేట 1 ఇంక్లైన్ గనిలో సర్వే డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో దుబ్బగూడలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద గిరిజన విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు బుక్కులు, పెన్నులు మొదలైన విద్యా సామగ్రిని సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్వే ఆఫీసర్ మహబూబ్ ఖాన్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ ఖాన్, దాగాం మల్లేష్ మాట్లాడుతూ ఇలాంటి సహాయ కార్యక్రమాలు చేస్తున్న తమ స్టాఫ్ ని అభినందిస్తూ భవిషత్తులో చేయబోవు కార్యక్రమాలకు తమను భాగస్వాములను చెయ్యాలని కోరుతూ వారి సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తామని తెలియజేశారు. అంకం రాజమల్లు, అడెపు రవీందర్ సర్వే మజ్దూర్లు కొదాటి మోహన్, దాగం ఆనంద్, జనరల్ మజ్దూర్లు బండి గణేష్, కస్తూరి సిద్దార్థ, భూక్యా ప్రవీణ్, షకీల్, ఆంజనేయులు పాల్గొన్నారు.



# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో మేలు

**చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండూరి కృపాకర్**

**సూర్యాపేట, విశాల భారతి :** క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన చదరంగం క్రీడా పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం పబ్లిక్ క్లబ్ ఆవరణంలో క్రీడాకారులతో చదరంగం ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సెలక్షన్స్ సూర్యాపేట జిల్లా కేంద్రంగా సెప్టెంబర్ 2 ,3 తేదీల్లో చెస్ క్రీడా ఆటలు కొనసాగుతాయని, ఈ క్రీడల్లో అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ చెస్ పోటీల్లో పాల్గొంటారని ఈ ఆటల్లో విజేతలు నిలిచిన వారిని అహ్మదాబాద్ లో జరిగే రాష్ట్ర నేషనల్ గేమ్స్ పంపిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి సహాయ సహకారంతో జిల్లా కేంద్రంలో ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని ప్రతి వార్డు ప్రజలు క్రీడల్లో అవగాహన పెంపొందించుకోవాలని ప్రతి వార్డుల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడలు నిర్వహించి క్రీడల్లో గెలుపొందిన ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానోత్సవం చేసినటువంటి వ్యక్తి మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్ సతీష్ కుమార్, క్రీడల నిర్వాహకులు సంజయ్, వెంకట మురళి, లింగారెడ్డి, కార్యవర్గ సభ్యులు సాయికుమార్, జానయ్య, కుక్కడపు సాలయ్య బిక్షం, సందీప్, కళ్యాణ్ పాల్గొన్నారు.



# మారమ్మ మైసమ్మ ఆలయ పూజల్లో రామాంజనేయ గౌడ్

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** భువనగిరి పట్టణంలో ఇందిరా నగర్ మారమ్మ మైసమ్మ దేవాలయంలో గుడి పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్‌పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి పంజాల రామాంజనేయ గౌడ్ హాజరయ్యారు. ఆయన వెంట ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, కృష్ణారెడ్డి తదితరులు హాజరై అమ్మవారి భక్తిశ్రద్ధలత పూజలు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ పడిగేల ప్రదీప్ రేణుక వారిని ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి నియోజవర్గం ప్రజలు పట్టణవాసులు ఆ తల్లి దీవెనలతో పచ్చని పొలాలు పాడి పంటలతో సుఖసంతోషాలు చల్లగా ఉండాలని ఆ దేవుడిని వేడుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కౌన్సిలర్ ప్రదీప్ ఇరపాక నరసింహ, ఎలిమినేటి కృష్ణారెడ్డి ఫోటోల శ్యామ్ గౌడ్, బోధ శ్రీనివాస్ గౌడ్ , రాహుల్ గౌడ్ , నాగరాజ్ ,బర్రె సుదర్శన్ గణేష్ కరకాల సుదర్శన్ గ్యాస్ చిన్న ముత్యాల సురేందర్ మధు సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# యువత సమాజ సేవలో ముందుండాలి

**గరిడేపల్లి, విశాల భారతి:** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బర్త్‌డే వేడుకలను గరిడేపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పిల్లుట్ల రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ యువత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు అనుగుణంగా సమాజ సేవలో ముందుండాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. హుజూర్ నగర్ పట్టణ వారి జన చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ఆయన అభిమానులతో కలిసి 40 మంది అభిమానులు రక్తదానం అందించినట్లు ఆయన తెలిపారు. జనసేన అభిమానులు సేవతోపాటు రాజకీయాలలో ముందుండాలని జనసేన పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు గరిడేపల్లి మండలాల్లో గ్రామ గ్రామాన కమిటీలు బూత్ కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసరి నరేష్, నాయకులు వీరబాబు, మామిడి కరుణాకర్, సోమోజు నరసింహ రావు చారి, నరేష్, గిరి, జంపాల సతీష్, జనసేన కార్యకర్తలు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.



# వానకొండయ్య గుట్ట తవ్వకాల పర్మిషన్లు రద్దు చేయాలి

**దేవరుప్పుల, విశాల భారతి:** పాలకుర్తి దేవాలయాన్ని, వాల్మిడి రాముల వారి దేవస్థానాన్ని అభివృద్ధి చేసి పాలకుర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతా అని ప్రగల్భాలు పలుకుతున్న ఎర్రబెల్లి దయాకర్ రావుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వానకొండయ్య దేవస్థానాన్ని కూడా అభివృద్ధి చేయాలి అని డిమాండ్ ఆయా ప్రజా సంఘాల, పార్టీల, జేఏసీ నాయకులు డిమాండ్‌చేశారు. మంత్రి ఓ వైపు వానకొండయ్య గుట్టను తన అనుచరులకు కట్టబెట్టి, గుట్ట పైన తవ్వకాలకు అనుమతులు ఇచ్చి గుడిని, గుడిలో లింగాన్ని కూడా మాయం చేసే చందంగా ప్రవర్తిస్తున్నాడని మండిపడ్డారు. వానకొండయ్య గుట్ట తవ్వకాలకు అక్రమంగా ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేసి తనకు దైవం మీద భక్తిని నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వందల, వేల సంవత్సరాల చరిత్ర ఉన్న వానకొండయ్య గుట్ట దైవం పట్ల స్థానిక ప్రజలు అచంచల భక్తి విశ్వాసాలు కలిగి ఉన్నారు. ఆ ప్రజల విశ్వాసాలను గౌరవించి ప్రభుత్వం వెంటనే అనుమతులు రద్దు చేయాలని ప్రజలందరూ డిమాండు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇప్ప పృథ్వి రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ, నల్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, తాళ్లపెల్లి వేణు, మండల యువజన నాయకులు, రాపాక సంతోష్, పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లను వినియోగించుకోవాలి

**మెజిస్ట్రేట్ ఎం. వెంకటేశ్వర్లు**

**మణుగూరు, విశాల భారతి :** రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఉచిత న్యాయ సహాయ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ లని కక్షిదారులు వినియోగించుకోవాలని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టు మేజిస్ట్రేట్ ఎం వెంకటేశ్వర్లు అన్నారు. సెప్టెంబరు 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో శనివారం మణుగూరు కోర్టు ఆవరణలో ప్రీ లోక్ అదాలత్ ను నిర్వహించారు. హాజరైన మేజిస్ట్రేట్ న్యాయవాదులు మాట్లాడారు. రాజీయే రాజమార్గమని క్షణిక ఆవేశంలో జరిగే తప్పిదాలను గుర్తించి రాజీ చేసుకోవడం వలన ఇరువురి మధ్య తత్సంబందాలు పెంపొందుతాయన్నారు. రాజీ పడదగిన కేసుల్లోని కక్షిదారులు రాజీ చేసుకుని ప్రశాంత జీవనాన్ని పొందాలని ఆకాంక్షించారు. సెప్టెంబర్ 9న లోక్ అదాలత్ ను నిర్వహిస్తామని ఎవరైనా కక్షిదారులు ఉంటే వారికి ఈ విషయాన్ని తెలపాలని అలాగే ఇవాళ రాజీ కుదరని కేసుల్లోని కక్షిదారులు స్నేహపూర్వక వాతావరణంలో కూర్చుని రాజీ చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం న్యాయవాదులు లోక్ అదాలత్ తో



పాటు అంశాలపై కక్షిదారులకు అవగాహన కల్పించారు. మొత్తంగా 63 కేసులు పరిష్కారం కాగా జరిమానా రూపంలో పక్షిదారులు మొత్తంగా రూ.53,300/ లు కోర్టుకు చెల్లించారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది సర్వేశ్వరరావు, న్యాయవాదులు కుర్ష విజయరావు, సరస్వతి, సావిత్రి, వాసవి, కోర్టు కానిస్టేబుళ్లు మురారి, కిషోర్, శ్రీనివాస్, బెంచ్ క్లర్క్ రేఖ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**ఆమనగల్లు, విశాల భారతి:** లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సిఐ జె. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 9న నిర్వహించనున్న లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటారు వెహికల్ కేసులు, బ్యాంక్, చెక్‌బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్‌ఫండ్, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, ఫ్రీలిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ అదాలత్‌కు కక్షిదారులు హాజరై తమతమ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు.



# వల్మీడి జాతరకు ప్రత్యేక బస్సులు

**పాలకుర్తి, విశాల భారతి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మీడీ గ్రామంలోని సీతారాముల వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం జరుగుతుండడంతో భక్తుల సౌకర్యార్థం టీఎస్ ఆర్టీసీ జనగామ డిపో వారు ఈ నెల 2,3 ,4 తేదీల్లో పాలకుర్తి కొడకండ్ల స్టేషన్ ఘనపూర్ మండలాల నుండి వల్మిడి గ్రామానికి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు జనగామ డిపో మేనేజర్ తెలిపారు. కావున భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.




# ఎస్సీ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం

**గరిడేపల్లి, విశాల భారతి :** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీ కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మండల వైస్ ఎంపీపీ ప్రమీల వెంకటరమణా రెడ్డి ప్రారంభించారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మచెరువు గ్రామంలో అరబిందో గ్రామీణాభివృద్ధి సంస్థ కృషి విజ్ఞాన కేంద్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ లవకుమార్ పాల్గొని మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక లో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని రెండు నెలల పాటు నిర్వహిస్తూ వారికి డ్రస్ డిజైనింగ్ మొదలగు తయారీ విధానాలు ఇన్స్ట్రక్టర్ ద్వారా నేర్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు తెలియజేశారు.మహిళలకు టైలరింగ్ కిట్స్ ని పంపిణీ చేసి,ఈ శిక్షణ ద్వారా స్వయం ఉపాధి పొందే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త నరేష్ పలువురు కమిటీ సభ్యులు,శిక్షణ పొందుతున్న 25 మంది యువతులు పాల్గొన్నారు.



## ఘనంగా దుగ్యాల ప్రదీప్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

**సుల్తానాబాద్, విశాల భారతి:** బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదినం సందర్భంగా సుల్తానాబాద్ బిజెపి ఆధ్వర్యంలో వికలాంగుల పునరావస కేంద్రంలో.. విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు మాట్లాడుతూ.. దుగ్యాల ప్రదీప్ కుమార్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు నూరేళ్ళ పాటు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉంటూ ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు బిజెపి జిల్లా నాయకులు చిట్టవేని సదయ్య, గజభింకర్ పవన్, ఎనగందుల సతీష్, బుర్ర సతీష్ గౌడ్, మెండ శంకరయ్య, వల్స సాయికిరణ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రతి ఇంటికి చేరాలి

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణాఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్దా, మండల్ శెరి, దమర్గిద్ద గ్రామంలో ఎంపీటీసీ పండరినాథ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేన రెడ్డి పిలుపు మేరకు డోర్ టు డోర్ క్యాంపేయింగ్ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి తెలుపుతూ ప్రభుత్వం ప్రజలను మోసం చేసే తీరును వివరిస్తూ ప్రతి గడపకు తిరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచర్జ్ దెష్ముక్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షట్కర్, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధి అవకాశాలు మెరుగు పర్చుకోవాలి

**కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష**

**కోదాడ విశాల భారతి :** కోదాడ పట్టణ పరిధిలో రంగా థియేటర్ ఎదురుగా మిఠాయి పొట్లం స్వీట్ హౌజ్ ను శనివారం కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ ప్రారంభోత్సవం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకొని పది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశలో వ్యాపారాన్ని అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. స్వయం ఉపాధిలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎంజేఎఫ్ మహాధర్నను సక్సెస్ చేయండి



**మణుగూరు, విశాల భారతి :** ఈనెల 6న దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎంజెఎఫ్ మహా ధర్నాను సక్సెస్ చేయాలని మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కనుకు వెంకటేశ్వర్లు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు పిలుపునిచ్చారు. శనివారం అంబేద్కర్ సెంటర్లలో కనుకు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా భద్రాద్రి జిల్లా కన్వీనర్ కనుకు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు ముఖ్యఅతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కనుకు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. మాదిగ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ ఆరో తారీఖున హైదరాబాద్ లో ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా మాన్యశ్రీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో జర్నలిస్టులో ఎదుర్కొంటున్న సమస్యలపై అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ మణుగూరు డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మోసపూరిత హామీలతో మభ్యపెడుతుంది

**బాల్కొండ, విశాల భారతి:** బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగులకు మోసపూరిత హామీలు ఇచ్చి మభ్యపెడుతుందని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు మెగా డీఎస్సీ ప్రకటించాలని భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎన్.ఎస్.యు.ఐ బాల్కొండ నియోజకవర్గ అధ్యక్షుడు అర్గుల అక్షయ్, రహమాన్, పవన్ రెడ్డి, సత్యనారాయణ ఆద్వర్యంలో ఒక్క రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ నిరసన దీక్షకు మద్దతుగా ముత్యాల సునీల్ }సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ మన నీళ్లు,మన నిధులు, మన నియామకాలు కోసం మరోసారి ఉద్య మించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. గత సంవత్సరం నిండు అసెంబ్లీ సాక్షిగా 13వేల డీఎస్సీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పి కేవలం 5వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. కావున వెంటనే ఖాళీగ ఉన్న 25వేల డీఎస్సీ పోస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్ర, డిసిసి కార్యదర్శి కుంట రమేష్, పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు, మండలం మహిళ అధ్యక్షురాలు కల్పన, కొరాడి రాజు, పల్లె శేఖర్, సుదర్శన్ గౌడ్, నితీష్ రెడ్డి, చిన్నరెడ్డి, అవినాష్, వాక మహేష్, శివ, మహేష్, రవి, బొర్రన్న, విక్రమ్, రాములు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు**



**తుంగతుర్తి, విశాలా భారతి :** తుంగతుర్తి మండల పరిధిలోని బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీల బహుమతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు విచ్చేసి మాట్లాడారు.ఈ మేరకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యమని ,పాఠశాల స్థాయి నుండి విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ క్రీడారంగంలో ఎదిగేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని,గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని అన్నారు. ఈ పోటీలో అండర్ 17 బాలుర కబడ్డీ పోటీలో బాలుర గురుకుల పాఠశాల ప్రథమ స్థానంలో మైనార్టీ గురుకుల పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్ 14 బాలుర కబడ్డీ పోటీల్లో మేరీ మదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రథమ స్థానంలో మైనార్టీ గురుకుల పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్ 17 బాలుర వాలీబాల్ ప్రథమ స్థానం మైనార్టీ గురుకుల పాఠశాల, ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ తుంగతుర్తి, అండర్ 14 బాలుర వాలీబాల్ ప్రథమ స్థానం మైనార్టీ గురుకుల పాఠశాల ద్వితీయ స్థానం బాలుర గురుకుల పాఠశాల సాధించినట్లు తెలిపారు. అదే విధంగా బాలికల వాలీబాల్ లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రథమ స్థానం సాధించగా వెలుగుపల్లి పాఠశాల ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య,స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, ఏటీపీ రాజశ్రీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, మండల పరిధిలోని వివిధ పాఠశాలల పిఈటిలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఓరుగంటి రాములు మృతి బాధాకరం

**చిట్యాల, విశాలభారతి :** నల్లగొండ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు ఓరుగంటి రాములు అకాల మృతి బాధాకరమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో రాములు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఎస్సీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు

**ఆర్మూర్, విశాల భారతి:** దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి.. బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా.. నందిపేట్ మండల కేంద్రంలో నందిపేట్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో నిజాంసాగర్ మాజీ లిఫ్ట్ చైర్మన్ యార్ల సాయి రెడ్డి, నిజామాబాద్ జిల్లా మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గొర్త రాజేందర్ వైయస్సార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామబాద్ ప్రజలకు,వైయస్సార్ కి ఎనలేని బంధం ఉందని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆర్మూర్ నియోజకవర్గంలోని అర్గుల్, రాజారాం, గుత్ప ఎత్తిపోత పథకాల ద్వారా సాగు నీరు అందుతుందంటే అది వైయస్సార్ చేసిన కృషి అని అన్నారు .అలాగే 108 ద్వారా క్షతగాత్రులని హాస్పిటల్ చేర్చే అంబులెన్స్ ఏర్పాటు చేశారన్నారు. ఆయన చేసిన పథకాలు ప్రతి నిరుపేద గుండెల్లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ప్రమోద్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పెంట ఇంద్రుడు, వైయస్ గంగాధర్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఏడ్డిగారి నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ ఆశయ సాధన కోసం ఉద్యమిద్దాం

**మహబూబాబాద్ /బయ్యారం, విశాల భారతి :** బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గంధంపల్లి కొత్తపేట లో బయ్యారం మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్లమూడి సురేష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, రైతు బాంధవుడు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 14వ, వర్ధంతి ని పురస్కరించుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బయ్యారం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రైతు పక్ష పాతిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు చేసిన మహానుభావుడు రాజశేఖర్ రెడ్డి అని రైతు రుణమాఫీ ఎకకాలం లో చేసిన ఘనత వైస్సార్ కే దక్కింది అని 108 ఆరోగ్య శ్రీ తో పేదలకు చేరువయ్యారు అని సంక్షేమ పథకాలతో పెదప్రజల మదిలో చిరస్థాయి గా నిలిచిన నాయకులు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట గ్రామశాఖ అధ్యక్షులు కారుబోతుల రామూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోగినేని సీతారామయ్య, రామచంద్రపురం ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, సింగారం గ్రామశాఖ అధ్యక్షులు గంగావత్ రవి, ఉప్పలపాడు సొసైటీ డైరెక్టర్ కేతమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీగల వెంకటయ్య, కోటగడ్డ గ్రామశాఖ అధ్యక్షులు సందీప్, గుగులోత్ రామకోటి,కిసాన్ మండల అధ్యక్షులు లింగయ్య, సీత్యా నాయక్ బూడియా బాపు, బొడ్డు శంకర్, ఈసం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలి

**నూతనకల్, విశాల భారతి :** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు అన్నిటిని భర్తీ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ఖాళీగా ఉన్న 13వేల ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలని మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ ఆదేశాల మెరకు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ సూచన మేరకు నూతనకల్ మండల కేంద్రంలో మెగా డీఎస్సీ కోసం ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేస్తుంట్లుగా ఎన్ ఎస్ యు ఐ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 25 వేలతో ఉపాధ్యాయ పోస్టులో కూడిన మెగా డీఎస్సీని తక్షణమే ప్రకటించాలి అని ,ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రైవేటుకు ధీటుగా బలోపేతం చేయాలి.స్టూడెంట్ రేషియో లో కాకుండా సబ్జెక్టుల రేషియో ప్రకారం ఖాళీలను భర్తీ చేయాలని వారు అన్నారు . అంతరం నిరసన తెలియజేస్తున్న ఎన్ ఎస్ యు ఐ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యుఐ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య ,ఎన్ ఎస్ యుఐ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు కొండగడుపుల ప్రవీణ్ ఇమ్మారెడ్డి రాజబహదూర్ రెడ్డి ,ఎన్ ఎస్ యుఐ నూతనకల్ మండల కోఆర్డినేటర్ మరికంటి అశోక్ ఎన్ ఎస్ యుఐ నూతనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ పోలిసింగ్ పై అవగాహన



**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సై బలరాం ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలిసింగ్ కార్యక్రమం నిర్వహించారు. దానిలో భాగంగా ఆమనగల్లులోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ముళ్ళ చెట్లను, పొదలను స్థానిక కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ కలిసి తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు, నేరాల నియంత్రణలో వాటి ప్రాముఖ్యత, ఆన్ లైన్ మోసాలు, బాల్య వివాహాలు, చేతబడి, బాల కార్మిక వ్యవస్థ, షీ టీమ్, సోషల్ మీడియా ఉపయోగాలు, వివిధ చట్టాలపై అవగాహన, ట్రాఫిక్ రూల్స్, గంజాయి వంటి మాధక ద్రవ్యాలు యువతపై ఎటువంటి ప్రభావం చూపుతుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డుల ప్రజలు, యువత ఎక్కువ పాల్గొని చట్టాలపై అవగాహన తెలుసుకున్నారు.



## స్వర్ణకారులను ప్రభుత్వం గుర్తించాలి

**బెల్లంపల్లి, విశాలభారతి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో కార్పొరేట్ జ్యూవెలరీ దుకాణాల మూలంగా తమ స్వర్ణకారులు చాలామంది ఆత్మహత్య చేసుకున్నందున స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు.. అదేవిధంగా స్వర్ణకారులకు పెన్షన్, చనిపోయిన వారికి ఎక్స్గ్రేషియా ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్, ఆర్డిఓకి పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మెమోరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కట్ట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సిరికొండ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు అక్కెనపల్లి సత్యనారాయణ, కోశాధికారి గన్నవరం తిరుమల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీరామోజు శ్రీనివాస్, జిల్లా సహాయకార్యదర్శి ఎర్రోజుసతీష్, జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళా సంఘాలు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి

**జెడ్పీటీసీ చౌట్ పల్లి రవి**

**బాల్కొండ, విశాల భారతి:** మహిళా సంఘాలు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని భీమ్‌గల్ జడ్పిటిసి చౌట్ పల్లి రవి అన్నారు. ముచ్కూర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహిళా సంఘం జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు రూ.7,50,000 నుండి ఇప్పుడు 20 లక్షల వరకు రుణాలు ఇస్తుందని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు మహిళా సంఘంలో రుణాలు తీసుకొని ఎంటర్ప్రైజెస్ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలని అన్నారు. ఐకేపి ఎపియం కుంట శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘాలు క్రమం తప్పకుండా మీటింగ్ నిర్వహించుకోవాలని.. అన్ని సంఘాలు ఏ గ్రేడ్ లోనే ఉండాలని తెలిపారు. పీఎంఎఫ్ఎంఇ ద్వారా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పి బ్యాంకు ద్వారా లోన్ తీసుకుంటే 30% సబ్సిడీ లోన్ వస్తుందని అన్నారు. డిసిసిబి బ్యాంక్ మేనేజర్ కాళి దాసు మాట్లాడుతూ మహిళా సంఘాలు లోన్స్ ఇస్తామని, తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బండి జ్యోతి, ఉప సర్పంచ్ భూమేశ్వర్, సీసీలు సిబి భాస్కర్, గంగాధర్, అధ్యక్షురాలు లక్ష్మి, సన, విఓఎలు సుజాత, సమత, లక్ష్మిలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష

**షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**షాద్ నగర్విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో మరింత అభివృద్ధి సాధ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం నందిగామ మండలం చాంద్రాయన్ గూడకి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ లో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, బీఆర్ఎస్ పార్టీతోనే మరింత అభివృద్ధి సాధ్యమని ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ లో చేరడానికి చాలామంది ఆసక్తి చూపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నందిగామ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంధ్యా టెక్నో 1లో పెట్టుబడులు పెట్టి తాము తీవ్రంగా నష్టపోయాం

**-మలికిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి**






**శేరిలింగంపల్లి విశాల భారతి:** సంధ్యా టెక్నో 1లో పెట్టుబడులు పెట్టి తాము తీవ్రంగా నష్టపోయిన బాధితులమేనని,తాము ఎవరిని బెదిరించి ఇక్కడి నుండి వెల్లగొట్టలేదని స్పష్టం చేశారు మలికిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అందుకు సంబంధించిన ప్రతినిధులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమపై వచ్చిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. 2021లో సంధ్యా టెక్నో 1లో పెట్టుబడులు పెట్టామని, తాము డెవలపర్స్ కాదని, భారీగా డబ్బులు చెల్లించినా నేటికి నిర్మాణం పూర్తి చేయకుండా, తమకు ఆక్యుపెన్సీ ఇవ్వకుండా ఎస్ హెచ్ పీఎల్ సంస్థ ఇన్నాళ్లు కాలయాపన చేస్తూ వచ్చిందని తెలిపారు. డబ్బులు చెల్లించి ఏళ్లు గడుస్తున్నా ఆక్యుపెన్సీ ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆలస్యం చేయడంతో తామే ముందుకు వచ్చి నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. సంధ్యా టెక్నో వన్ లో మొత్తం 130 మంది పెట్టుబడులు పెట్టగా ప్రస్తుతం 84 మంది ముందుకు వచ్చి పనులు చేయించుకుంటున్నామని, ఇప్పటి వరకు దాదాపు 75శాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎస్ హెచ్ పీఎల్ ప్రతినిధులు కనీస ప్రమాణాలు కూడా పాటించకుండా నిర్మాణాలు చేపట్టి మధ్యలోనే నిలిపివేశారని, ఓ ప్రైవేట్ కంపెనీకి డెవలప్మెంట్ ఇచ్చారని,ఇందులో మాకు సంబంధం లేదని వెల్లడించారు. 84 మందిమి కలిసి అభివృద్ధి చేసుకునే క్రమంలో ఎవరెవరో వచ్చి ఈ ఫ్లోర్ మాది, ఆ ఫ్లోర్ మాది అంటూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,ఎవరు అసలు,ఎవరు నకిలీ వారో తెలియక సంధ్యా టెక్నో వద్ద ఉన్న సెక్యూరిటీ సిబ్బంది ప్రశ్నిస్తే విష్ణు వర్ధన్ రెడ్డి తమను రానివ్వడం లేదంటూ ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి నష్టపోలేమని ,తాము కొన్న ఫ్లోర్ లలో తాము అభివృద్ధి చేస్కుంటున్నామని, జీహెచ్ఎంసీ నిబంధనల మేరకు పనులు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంధ్యా టెక్నో 1లో పెట్టుబడులు పెట్టిన బాధితులు హరీష్ నాయిని, నిరంజన్, వెంకట్ రెడ్డి, మనోజ్, కృష్ణంరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీస్ కి నిదర్శనం ఇన్స్పెక్టర్ గోవర్ధనగిరి

- **ఉత్తమ పోలీస్ కు బదిలీ బహుమానం.**
- **సీపీ కార్యాలయానికి అటాచ్.**



**మేడిపల్లి,విశాలభారతి:** పనిచేసిన ప్రతి చోట ప్రజలతో సత్సంబంధాలను ఏర్పరచుకుని శాంతిభద్రతల పరిరక్షణకు విశేషంగా కృషి చేసిన ఉత్తమ పోలీసు అధికారికి బదిలీ బహుమతిగా లభించింది.... వివరాల్లోకి వెలితే రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గోవర్ధనగిరి తాజాగా కమీషనరేట్ కార్యాలయానికి బదిలీ కావడం స్థానిక ప్రజలకు, నాయకులకు అంతచిక్కని
ప్రశ్నగా మారింది. కొద్ది రోజుల క్రితమే ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణలో పోలీస్ అధికారులు చేస్తున్న విశేష సేవలకుగాను కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ నుండి ప్రసంశలు అందుకొని జాతీయ స్థాయిలో 74 పోలీస్ స్టేషన్ లలో ఉత్తమ పోలీస్ స్టేషన్ గా మేడిపల్లి పోలీస్ స్టేషన్ కీర్తిగడించింది. ఈ కీర్తి సాధించడంలో ఇక్కడ గతంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన అంజిరెడ్డి ఎంత కృషి చేసారో వారితో సమానంగా వారి స్థానంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చెపట్టిన గోవర్ధన గిరి మొదటిరోజు నుండి ఒకవైపు ప్రజలు మరోవైపు అధికార పార్టీల నాయకులను, ఇతర పార్టీ నాయకుల సమన్వయంతో అందరికి అందుబాటులో ఉండే అధికారిగా గుర్తింపుపొందారు. ప్రజలకు శాంతి భద్రతలు, అసాంఘిక కార్యక్రమాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు అవగాహన కలిపిస్తూ, పిర్యాదులు చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ వారికి చట్టం పై అవగాహన కలిపించడం, తెలిసి తెలియక చిన్న చిన్న నేరాలకు పాల్పడితే వారికి తల్లి దండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి మందలించడం మరో సారి ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడంతో మేడిపల్లి పరిధిలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇలా తనదైన శైలిలో ప్రజలు, నాయకుల నుండి మన్ననలు పొంది ఫ్రెండ్లి పోలీస్ కి నిదర్శనంగా నిలిచిన ఉత్తమ పోలీసు అధికారి గోవర్ధన గిరి బదిలీని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు.



## 'మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి అన్నారు. కమ్మగూడ 22 వార్డు పరిధి శివాజీనగర్ ఫేజ్ 1, 2, బొక్క నారాయణరెడ్డి, వెంకటేశ్వరస్వామి ఆలయం కాలనీల్లో మిషన్ భగీరథ మంచినీటి పైప్లైన్ పనులను కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. సాగర్ ప్రధాన రహదారి స్వామి వివేకానంద చౌరస్తా నుంచి వెంకటేశ్వర దేవాలయం వరకు మెటల్ రోడ్డును నిర్మాణం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, రెవిల్లి హరిత యాదగిరి, మున్సిపాలిటీ కమిషనర్ శ్రీకాంత్, జలమండలి ఏఈ వినయ్, కాలనీ వాసులు వెంకట నర్సింహా రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్ యాదవ్, హన్మంత్ గౌడ్, కృష్ణ, శేఖర్, సత్యం గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, పెద్దయ్య, వీరేశం, అర్చకులు హనుమాన్ దీక్షితులు, శివాలయ పూజారి శ్రీనివాస్ శర్మ, యాదగిరి, మహిళా నాయకులు సునీత తదితరులు పాల్గొన్నారు.




## ఈఎస్ఐ ఆసుపత్రిని బొల్లారంలో ఏర్పాటు చేయాలి

**బొల్లారం బిజెపి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి.**

**జిన్నారం, విశాల భారతి:** బొల్లారం పారిశ్రామిక వాడకు చెందిన ఈఎస్ఐ ఆసుపత్రిని బాచుపల్లి పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేయడాన్ని స్వచ్ఛంద సేవకుడు, బొల్లారం బిజెపి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి తప్పుపట్టారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో సుమారు 220 పైచిలుకు పరిశ్రమలు ఉన్నప్పటికీ కార్మికుల కష్టసుఖాలను సంబంధిత శాఖ అధికారులు, స్థానిక నియోజకవర్గ నేతలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఆసుపత్రిలో ఉన్న కార్మికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కారమై బొల్లారంలోని ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. పరిష్కారం కానీ ఎడల బిజెపి తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.



## పేదల మదిలో చిరస్మరణీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

**ఆమనగల్లు, విశాల భారతి:** పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి వారి మదిలో చిరస్మరణీయమైన ముద్ర వేసుకొన్న మరపురాని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎఐసిసి కార్యదర్శి, సిడబ్ల్యూసి సభ్యులు వంశీ చంద్ రెడ్డి కొనియాడారు. శనివారం ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో వైయస్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. వంశీ చంద్ రెడ్డి మాట్లాడు తూ సంక్షేమ పథకాల సృష్టికర్త అయిన వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతినిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తూ వారికి గూడు, పింఛన్లు, ఆకలి తీర్చేందుకు, పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు నేటికీ అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పేదల గుండెచప్పుడైనా ఆయన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, బిక్యా నాయక్ బిచ్చనాయక్, జాహంగిర్ బాబా, మల్లేష్ గౌడ్, రామచంద్రనాయక్, హీరాసింగ్ ఆమనగల్లులో మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ ఖలీల్, మండల పార్టీ అధ్యక్షులు మంగ్లీ రాములు, మానయ్య, అలీమ్, ఖాదర్, వస్పుల శ్రీశైలం, రాజు, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటర్ కార్డు నమోదు చేసుకోవాలి



**ధర్పల్లి, విశాల భారతి:** అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ పారం6 నింపి తమ పదవ తరగతి సర్టిఫికెట్ జిరాక్స్ , ఒక ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ తో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో సెప్టెంబర్ రెండు, మూడవ (2,3) తేదీలో బూత్ స్థాయి అధికారులను సంప్రదించి ఓటర్ కార్డ్ నమోదు చేసుకోవాలని కోరారు. ఎవరైనా ఓటు హక్కు లిస్టులో రాకపోయినా సవరణ ఉన్న పారం8 నింపి తమ పాత ఓటర్ ఐడి కార్డ్, ఆధార్ కార్డు, ఒక ఫోటోతో సంప్రదిస్తే ఓటు హక్కు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు 31వ బూత్ రమేష్, 32వ బూత్ శాంత, 33వ బూత్ మరిపెద్ది జ్యోతి, 34వ బూత్ సమేంధర్, 35వ బూత్ జానా భాయి, 36వ బూత్ ఎండీ సైఫోద్దిన్, 37వ బూత్ గంగాధర గౌడ్, 38వ బూత్ ధర్మపురి జ్యోతి, 39వ బూత్ సరిత తదితరులు పాల్గొన్నారు.




## ట్రైబల్ గురుకుల స్కూల్ ప్రిన్సిపాల్ సస్పెన్షన్

**తుంగతుర్తి, విశాల భారతి :** తుంగతుర్తి గిరిజన గురుకుల బాలికల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ దుర్గాభవానిపై సస్పెన్షన్ వేటు పడింది. గతంలో చోటు చేసుకున్న పలు సంఘటనల పై రాష్ట్ర ఉన్నత అధికారులు విచారణ జరిపి పాఠశాలలోని విద్యార్థులకు మంచినీటి వసతులు కల్పించడంలోనూ, గతంలో చోటు చేసుకున్న అవినీతి ఆరోపణలపై నిరూపితమవ్వడంతో ప్రస్తుతం సస్పెండ్ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఏది ఏమైనా గతంలో జరిగినటువంటి సంఘటనపై మీడియా మిత్రులు విద్యార్థులకు న్యాయం చేయాలని పత్రికల్లో రాయగా, ప్రముఖ పత్రిక విలేకరులను దూషించడం కూడా జరిగింది. ఎట్టకేలకు రాష్ట్ర గిరిజన సొసైటీ ఉన్నతాధికారులు, పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఆమెను సస్పెండ్ చేసినట్లు సమాచారం.



## రైతాంగ సాయుధ పోరాట

- **వారోత్సవాలను సక్సెస్ చేయండి**
- **సీపీఐ నాయకుడు గన్నా చంద్రశేఖర్**

**కోదాడ, విశాల భారతి :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. చిలుకూరు మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో చిలుకూరు సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం సాతులూరి అలివేలు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో దొరలు జమీందారులు జాకీర్దారులు పటేల్ పట్వారిలా దౌర్జన్యాలు, నిర్బంధ పన్నులు, వెట్టిచాకిరి, అంటరానితనం, నిరక్షరాస్యతతో వేధించబడుతున్న సందర్భంలో చిలుకూరులో జరిగిన అష్టాంధ్ర మహాసభ స్ఫూర్తితో వేలాది మంది ప్రజలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని 4500 మంది ప్రాణ త్యాగం చేసి నాలుగు లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదని అన్నారు. అమరవీరులను స్మరించుకొని జిల్లా వ్యాప్తంగా జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయాలని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కలిసొచ్చే ప్రజాస్వామిక లౌకిక పార్టీలతో కలిసి పోటీ చేయనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ సూర్యపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, మండల సహాయ కార్యదర్శులు షేక్ సాహెబ్ అలీ, కాంపాటి వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేమిడాల రాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, గీత పని వారల సంఘం జిల్లా కార్యదర్శి కొండ కోటయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

**మిర్యాలగూడ, విశాలభారతి :**మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస చారి గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకునిరాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చికిత్స కోసం సీ.ఎం సహాయనిది (ఎల్వోసి) ద్వారా రూ.2,50,000 మంజూరు చేయించారు. మంజూరైన ఎల్వోసిని మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వారి కుటుంబ సభ్యులకు ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అందజేసారు. అనంతరం తాల్లగడ్డ (వార్డ్2)కు చెందిన శంకర్ కి సి.ఎం. సహాయనిధి ద్వారా మంజూరు అయిన 36,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, బి.ఆర్.ఎస్ నాయకులు పొట్ల వెంకటేశ్వర్లు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## మేరా మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో పాల్గొన్న సంగప్ప

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం వాసార్ గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతూ మట్టిని సేకరించారు. ఈ మట్టి కోసం ప్రాణ త్యాగం చేసిన మహాను భావులందరినీ గుర్తు చేసుకోవాల్సిన తరుణం ఇది అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప అన్నారు. గౌరవ ప్రధాని పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా చేపడుతున్న "మేరా మాటీ మేరా దేశ్" కార్యక్రమంలో భాగంగా సంగప్ప నినాదాలు చేస్తూ గ్రామంలో పర్యటిస్తూ మేరా దేశ్ మేరా మాటి కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్ రెడ్డి, శంకర్ రావు పటేల్, జిల్లా కార్యదర్శి నగేష్ యాదవ్, సీనియర్ నేతలు సాయిరాం, సంజు పాటిల్, రాజు గౌడ్, పట్నం మాణిక్, సుధాకర్, కాశీ, సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ శంకర్ తమ్ముడు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ



**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండలం మైలారం గ్రామంలో మాజీ సర్పంచ్ శంకర్ తమ్ముడు ఇటీవలే మరణించిన విషయం తెలుసిందే. ఈ విజయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి శనివారం మైలారం గ్రామంలో శంకర్ ఇంటి వద్ద వారి తమ్ముడు కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ.. తమ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పా గంగారెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీను , మండల యూత్ అధ్యక్షుడు మధు , ఉపాధ్యక్షుడు రాజేందర్, గంగా రెడ్డి, బాజిరెడ్డి, నరహరి, లింగా రెడ్డి , సుదర్శన్ గౌడ్, సాయి రెడ్డి, సురేందర్ రెడ్డి, డాక్టర్ జహీర్, రమేష్ గారు శ్రీనివాస్, అనిల్ రెడ్డి , రమణ రెడ్డి, ఆకాష్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రులను కలిసిన గోలి


**ఆమనగల్లు, విశాల భారతి :** హైదరాబాద్ మినిస్టర్ క్వాటర్స్ లో శనివారం బీసీ సంక్షేమ &పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర అబ్కారి క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లను తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్ గోలి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, తలకొండపల్లి బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, జహంగీర్, నాగిళ్ళ తిరుపతయ్య, వడ్డెమోని శివకుమార్, చలిచీమల సతీష్, జంతుక కిరణ్, బన్నే శేఖర్, ఏకుల శ్రీను, నాటు శివ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

పంజాల రామాంజనేయ గౌడ్

**యాదాద్రి భువనగిరి టౌన్, విశాల భారతి :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద భువనగిరి పట్టణ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగం పట్టణ అధ్యక్షుడు కాల్య నాగరాజు ఆధ్వర్యంలో వైయస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మునిసిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ లతో కలిసి ముఖ్యఅతిగా పాల్గొన్నారు. వైయస్సార్ ఫోటో కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వైయస్సార్ లేని లోటు పూడ్చ లేనిదని, రెండుసార్లు కాంగ్రెస్ పార్టీని తన రెక్కల కష్టంతో అధికారం లోకి తీసుకువచ్చి సంక్షేమ పాలన అందించిన ఘనత వైయస్సార్ కె దక్కిందని అన్నారు.108, ఆరోగ్యశ్రీ ఫీజు, రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు, రూపాయికి కిలో బియ్యం, ప్రాజెక్టుల నిర్మాణం, రైతులకు ఉచిత విద్యుత్తు, వేలకోట్ల రైతుల రుణాల మాఫీ, తదితర చారిత్రాత్మకమైన గొప్ప పనులు చేసిన మహానేత వైయస్సార్ అని రాహుల్ గాంధీ గారిని ప్రధానిగా చూడాలని తపించిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడానికి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడి పని చేయాలని అన్నారు. సీనియర్ నాయకులు దొనకొండ రాములు, గోదా శ్రీనివాస్ గౌడ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, కౌన్సిలర్స్ ఈరపాక నరసింహ, కోళ్ల గంగాధర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, నాయకులు ముత్యాల మనోజ్ పాల్గొన్నారు.



## హరీష్ రావును కలిసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి. శనివారం హైదరాబాదులోని ఆర్థిక మంత్రి హరీష్ రావు తో కలిసి పార్టీ పటిష్టత గురించి చర్చించినట్లు సమాచారం వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తానని అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

# చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

**శాలిగౌరారం, విశాలభారతి :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శాలిగౌరారం మండలం పావురాలగూడెం గ్రామానికి కడారి సందీప్ నల్గొండలోని ఐకాన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాస్పిటల్ ను సందర్శించి చికిత్స పొందుతున్న సందీప్ ను, కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వేలు ఆర్థిక సాయం చేశారు. హాస్పిటల్ యాజమాన్యంతో సందీప్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన



వైద్య సేవల అందించాలని కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.



# వైఎస్సార్ సేవలు మరువలేనివి

**ఘనంగా నివాళి అర్పించిన వలిగొండ కాంగ్రెస్ లీడర్లు**

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వలిగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి వైయస్సార్ లేని లోటు పూడ్చ లేనిదని, రెండుసార్లు కాంగ్రెస్ పార్టీని తన చరిష్మాతో అధికారంలోకి తీసుకువచ్చి సంక్షేమ పాలన అందించిన ఘనత వైయస్సార్ ది అన్నారు.108, ఆరోగ్యశ్రీ ఫీజు, రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు, రూపాయికి కిలో బియ్యం, ప్రాజెక్టుల నిర్మాణం, రైతులకు ఉచిత విద్యుత్తు, వేలకోట్ల రైతుల రుణాల మాఫీ, తదితర చారిత్రాత్మకమైన గొప్ప పనులు చేసిన మహానేత వైయస్సార్ అని రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని తపించిన నేత అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు. జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి. పలుసం సతీష్ పంజాల రమేష్ పాశం సత్తిరెడ్డి బడుగు సత్యానారాయణ పబ్బు శ్రీనివాస్. గుండు దానయ్య బత్తిని నగేష్. సలిగంజి బిక్షపతి పాల్గొన్నారు.




# ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం అని జెడ్పిటిసిలు అనురాధ పత్య నాయక్, దశరథ నాయక్ లు చెప్పారు. శనివారం ఆమనగల్లు లిటిల్ స్కాలర్ టెక్నో స్కూల్లో సోను కరాటే తరగతులను స్కూల్ ప్రధానోపాధ్యాయుడు అల్లాజీతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. సెల్ఫ్ డిఫెన్స్ కోసం ప్రతి విద్యార్థి కరాటేను నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సర్పంచ్ సోనా శీను, ఎంపీటీసీ సరితాపంతు, లచ్చిరాం నాయక్, తరగతులు నిర్వాహకులు సోను నాయక్, ఉపసర్పంచ్ రమణ నాయక్, శివ, కళ్యాణ్, రవి, బన్సీ పంతు, గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేదించాలి

**విశాల భారతి,అడ్డగూడూర్ :** నేడు అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాలలో అన్నపూర్ణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నీట్, ఐఐటీ, ఎంసెట్ పుస్తకాలను మరియు మహనీయుల జీవిత చరిత్ర , కాంపిటేటివ్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబుమహాజన్ మాట్లాడుతూ... విద్యార్థుల ఉన్నత చదువుల కోసం , మరియు సమాజ శ్రేయస్సు కోసం , విద్యార్థులు చైతన్యం పరచడం కోసం మునుముందు ఎన్నో రకాలైన పుస్తకాలను అందజేయడం లో ముందుగా ఉంటామని తెలియజేస్తూ గురుకుల విద్యార్థులు ఉన్నతంగా చదివి జీవితాలను గొప్పగా తీర్చిదిద్దు కోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సబ్బు రూపగారు,బుర్రు. అనిల్ కుమార్, బాలేంల అరవింద్ ,బండి నరేష్, ,ఆసర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పిడమర్తి గాంధీ నియామకం

**కోదాడ, విశాల భారతి :** సమస్యలను పరిష్కరించుకోడానికి యూనియన్ల ఏర్పాటు అని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని మార్కెట్ కమిటీ గెస్ట్ హౌస్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అధ్యక్షతన కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గాంధీని నియమించారు. ఏబీఎన్ టీవీ ఛానల్ లో జర్నలిస్టుగా పనిచేస్తున్న గాంధీ గత దశాబ్దన్నర కాలంగా ఎలక్ట్రానిక్ మీడియా లో జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ జర్నలిస్టు వృత్తిలో నిబద్ధతతో పనిచేస్తున్నారు. యూనియన్ లో పలు పదవులు నిర్వహించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో క్రియాశీలకంగా కృషి చేశారు. అని అన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అందరి సహకారంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఉపాధ్యక్షులు చింతలపాటి సురేష్ జన్మదిన వేడుకలను జర్నలిస్టుల మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, టీయూడబ్ల్యూజే హెచ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు, సురేష్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు పూర్ణ చంద్రరావు, ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు చింతలపాటి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ సేవలు మరువలేనివి

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని PKR స్వగృహంలో వైయస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోజిరెడ్డి మాట్లాడారు. దివంగత నేత వై.యస్. రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అని.. ఆయన ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత కరెంటు, మహిళలకు పావలా వడ్డీ, ఫీజు రియంబర్స్మెంట్, 104, 108 అంబులెన్స్ నేటికీ ప్రజలు మరువలేని ఈ పథకాలు వైయస్సార్ ఖ్యాతిని తెలియపరుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, వార్డ్ సభ్యులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మత్తడికి శాశ్వత పరిష్కారం చేయాలి

మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజ్ కుమార్

**జఫర్ గడ్, విశాల భారతి :** తెగిపోయిన మత్తడికి శాశ్వత పరిష్కారం చేయాలని స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గతంలో భారీ వర్షాలకు తిమ్మాపూర్ చెరువు మత్తడి పడి తెగిపోవడం జరిగింది. మత్తడిని శనివారం మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. మత్తడి పూర్తిగా తెగిపోవడం వల్ల చెరువులోని నీరు బయటకి వృధాగా పోతుందని తెలియజేశారు. వెంటనే గ్రామ ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోని మత్తడి పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామ రైతులు ప్రజలు తెగిపోయిన మత్తడిని ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం



చేశారు. సంబంధిత అధికారులు మత్తడి నుండి నీరు బయటికి వెళ్లకుండా మత్తడిని పునరుద్ధరణ పనులు చేపట్టాలని తెలియజేశారు.చెరువులోని నీరు ముత్తడి ద్వారా పూర్తిగా బయటికి వెళ్లిపోతున్నాయి. రైతులకు పంట పండించుకోవడానికి సరిపడా నీరు ఉండకుండా వెళుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఉపసర్పంచ్ పులి అశోక్, కుశ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎంఆర్ఎఫ్ వరం

**ఆమనగల్లు, విశాల భారతి :** పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చెప్పారు. శనివారం కడ్తాల్ మండలం రావిచేడుకి చెందిన పెంటోజీకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.3.50 లక్షలు, నల్లచెరువు కొండలు మంజూరైన రూ.55 వేల చెక్కును ఆయన బాధితులకు అందజేశారు. అనారోగ్య బాధితులు సీఎంఆర్ఎఫ్ ను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.






# ఉన్నతి గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమము

**సుల్తానాబాద్, విశాల భారతి :** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ లో జిల్లాస్థాయి గణితశాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమము ఎర్ర. రమేష్ కోర్స్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధికారి పి.యం. షేక్ హాజరయ్యారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో గత సంవత్సరం ఎఫ్. ఎల్. ఎన్. ప్రోగ్రాం మొదలైనది. దానితో ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతిలో చేరిన విద్యార్థులు బాగా చదువుతున్నారని కొనియాడారు. ఈ విద్యా సంవత్సరం ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరు నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఉన్నతి అనే నూతన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులందరూ కనీస అభ్యసనా స్థాయిలు నేర్చుకోగలరని, గణిత శాస్త్రంలో చతుర్విధ ప్రక్రియలు సులభమైన పద్ధతిలో నేర్చుకోవడానికి ఉన్నతి శిక్షణ కార్యక్రమము ఎంతో దోహదపడుతుందని అన్నారు. దీనికి అందరూ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు శిక్షణ తీసుకొని పాఠశాల స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జ్ టి. ఎస్. ఎం. ఎస్. గర్రెపల్లి ప్రిన్సిపల్ శ్రీ ఏ. రఘునాథ్, డిఆర్పీలు పి. శ్రీధర్ రావు, ఎం. వేణుగోపాల్ రెడ్డి, పి. హరి ప్రసాద్, కే. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మరణం లేని మహా నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి

**ఆమనగల్లు, విశాల భారతి :** మరణం లేని మహా నేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులురాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మాడుగులలో జరిగిన వైయస్ఆర్ వర్ధంతి వేడుకల్లో నివాళులర్పించిన ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఉచిత కరెంటు, పేదలకు ఆరోగ్యశ్రీ, బడుగు బలహీన వర్గాలకు ఉన్నత చదువులను అందుబాటులోకి తెచ్చిన మహనీయుడని కొనియాడారు. హరిలాల్, వెంకటరెడ్డి, జైపాల్ రెడ్డి, మైసయ్య, శేఖర్ పాల్గొన్నారు.



# ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డు, జయహో భారత్ జాతీయ అవార్డు అందజేత

**సుల్తానాబాద్, విశాల భారతి:** రాజన్న సిరిసిల్లలో జరిగిన ఆస్కార్ బుక్ రికార్డు 776 మంది చిన్నారులతో ఏ ఆర్ రెహమాన్ జాతీయ గీతం పై 17 నిమిషాలు నిత్యం చేసి నృత్యానికి ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డులో పేరు నమోదు చేసుకున్న లంబోదర కల్చర్ అకాడమీ వారికి అనుగుణంగా.. గత 26 సంవత్సరాలుగా ఎన్నో సేవలు చేస్తూ, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణానికి చెందిన యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డు, జయహో భారత్ జాతీయ అవార్డును ముఖ్య అతిథిగా రాష్ట్ర టెక్స్టైల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శోభారాణి ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా కోఆర్డినేటర్ రామారావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. నా సేవలు గుర్తించి నాకు ఈ ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానాన్ని కల్పించిన లంబోదర కల్చర్ అకాడమీ చైర్మన్ కళ అశోక్, నేను ఇన్ని రోజులుగా చేస్తున్న సేవలకు సహకరిస్తూ వస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, కళాకారులు, చిన్నారులు పాల్గొన్నారు.



# రియల్ ఎస్టేట్‌లో సిటీయే బెస్ట్

## మిగతా మెట్రో సిటీలతో పోలిస్తే హైదరాబాదే టాప్

## కలిసొచ్చిన ఐటీ డెవలప్ మెంట్, ఈజ్ ఆఫ్ డూయింగ్ ప్రణాళికలు

### అదనపు ఆకర్షణగా ట్రాన్స్ పోర్టేషన్, అవుటర్ రింగు రోడ్డు

### అఫర్డబుల్ రేంజ్ నుంచి హై ఎండ్ వరకు స్థిరాస్తి ప్రాజెక్టులు

### నగరానికి కలిసొచ్చిన భారీ ల్యాండ్ బ్యాంక్

### వరుస భూముల వేలం జరుగుతున్నా ఏమాత్రం తగ్గని డిమాండ్

**విశాలభారతి, హైదరాబాద్ :**

రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ దూసుకుపోతుంది. ఆఫర్డబుల్ రేంజ్ నుంచి మొదలుకుంటే హై ఎండ్ ప్రాజెక్టుల వరకు రెసిడెన్షియల్, కమర్షియల్, ఓపెన్ ప్లాట్ల విక్రయాల్లోనూ ముందు వరుసలో నిలుస్తోంది. విస్తృతమైన ల్యాండ్ బ్యాంక్, ఆఫర్డబుల్ ధరలు, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన మౌలిక వసతులు, ఇతర నగరాల్లో భారీగా పెరిగిన భూముల ధరలు హైదరాబాద్ వైపు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. పుష్కళమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో తెలంగాణలోని అన్ని జిల్లాలతోపాటు, ఇతర రాష్ట్రాల ప్రాంతాలకు చెందిన వారు హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకునే ప్రాధాన్యతనిస్తున్నారు. దీంతో పుష్కళమైన ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తుండగా... రియల్ మాంధ్యంలోనూ హైదరాబాద్ వైపు పెట్టుబడులకు ముందుకు వస్తున్నారు. దీంతో అన్ని సిటీల కంటే హైదరాబాద్ టాప్‌లో ఉంది. బెంగుళూరు, పుణె లాంటి మెట్రో సిటీలకు గట్టిపోటీనిస్తూ దూసుకుపోతుంది. డిమాండ్, సప్లయ్, ప్రైస్, ట్రెండ్‌తో పోలిస్తే రాబోయే రోజుల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ట్రెండ్ కొనసాగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**రియల్ గ్రోత్ కు కారణాలు...**

2014లో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత బలమైన పార్టీ అధికారంలో ఉండటంతో రాజకీయంగా, ఆర్థికంగా స్థిరత్వం ఏర్పడింది. దీనికి తోడు ఐటీ బూమ్ బాగా కలిసొచ్చింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగడంతో భూములకు డిమాండ్ పెరిగింది. ఓపెన్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులతో పాటు ఆఫీస్ స్పేస్ వైపు డెవలపర్లు దృష్టి పెట్టారు. ఐటీ సెక్టార్‌లో హైదరాబాద్ టాప్ గ్లోబల్ సెంటర్‌గా మారింది. మైక్రో సాఫ్ట్, గూగుల్ నుంచి అమెజాన్, ఫాక్స్‌కాన్ వంటి విదేశీ దిగ్గజ సంస్థలు సిటీ నుంచి కార్యకలాపాలు మొదలుపెట్టాయి. దీంతోపాటు మెరుగైన రవాణా వ్యవస్థ, సిటీ చుట్టూ 158కి.మీ పరిధిలో విస్తరించిన ఔటర్ రింగురోడ్డు, ఎక్కడి నుంచైనా సిటీ మొత్తం తిరిగేందుకు అవకాశం ఉండేలా అందుబాటులోకి వచ్చిన మెట్రో, శివారు ప్రాంతాలను సైతం కలిపే యోచనతో మెట్రో, నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేలా అండర్ పాస్‌లూ, స్కైవేలు, ఫ్లైఓవర్ల నిర్మాణంతో రవాణా మెరుగుపడింది. దీంతో రియల్ రంగం నలు దిశల వేగంగా విస్తరించేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి.

**ఒడిదొడుకుల నుంచి అగ్రస్థానం వరకు..**

తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ అస్థిరత కారణంగా పెట్టుబడులపై ప్రభావం చూపాయి. 2009 నుంచి 2014 వరకు అన్ని రంగాలు డౌన్ ట్రెండ్ కొనసాగింది. భారీ మొత్తంలో ప్రాజెక్టులు ఆగిపోయిన సందర్భం నుంచి... పాలనతో పెట్టుబడుల రాక మొదలైంది. ముఖ్యంగా పారిశ్రామికంగా పెట్టుబడులను పెంచేందుకు తీసుకువచ్చిన టీఎస్ పాస్, టీఎస్ బీపాస్ వంటి పాలన సంస్కరణలు నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాయి. ఒకప్పుడు బెంగుళూరు, పూణె తరహాలో కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ ఉండేది. అదే తరహాలో కో లివింగ్, కో వర్కింగ్ స్పేస్ రంగంలో స్టార్టప్ కంపెనీల నుంచి మొదలుకుంటే విదేశీ సంస్థలు కూడా రంగప్రవేశం చేయడంతో హైదరాబాద్‌లో కమర్షియల్ స్పేస్ అనూహ్యమైన డిమాండ్ ఏర్పడింది. దీంతో గడిచిన ఐదారేళ్లలోనే 10లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వచ్చిందనే గణాంకాలు ఉన్నాయి. తాజాగా హైదరాబాద్ బేస్డ్ రియల్ ఎస్టేట్ రంగ సంస్థలు కూడా ఈ రంగంలో పెట్టుబడులు పెడుతున్నాయి. ఓ వైపు రెసిడెన్షియల్ సెగ్మెంట్ లో కొత్త ప్రాజెక్టులను తీసుకువస్తూనే, మరోవైపు డిమాండ్ ఉన్న ఆదాయ మార్గాలుగా కమర్షియల్, కో లివింగ్ స్పేస్ ప్రాజెక్టులను నిర్మిస్తున్నాయి.

### అఫర్డబుల్ రేట్లు


కమర్షియల్, ఐటీ, ఐటీయేతర, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలు నగరంలో విస్తరించడంతో అందుకు అవసరమైన మౌలిక వసతులు క్రమంగా అందుబాటులోకి వస్తున్నాయి. దీంతోపాటు పెరుగుతున్న ఉద్యోగ అవకాశాలతో రెసిడెన్షియల్ సెగ్మెంట్ అభివృద్ధి చెందుతోంది. పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ ప్రాజెక్టులపై పెట్టుబడులు పెరగడంతో... నాలుగేళ్లలోనే 60కిపైగా హైరైజ్ ప్రాజెక్టుల నిర్మాణంలోకి వచ్చాయి. సిటీలో ముఖ్యమైన ప్రాంతాల్లో అన్ని అమెనిటీస్‌తో ఆఫర్డబుల్ రేట్లలో ఇళ్లు అందుబాటులో ఉన్నాయి. మిగతా మెట్రో సిటీల్లో అయితే ఇళ్ల రేట్లు ఆకాశన్నంటుతున్నాయి. హైదరాబాద్ లో రూ. 30లక్షల నుంచి రెసిడెన్షియల్ ప్రాజెక్టులు లభ్యం అవుతున్నా క్రమంలో... తక్కువ నిర్వహణ, ఇతర నగరాల కంటే తక్కువైన లివింగ్ కాస్ట్ , పెరుగుతున్న ఉపాధి అవకాశాలతో చిరు ఉద్యోగులు కూడా సొంతింటి కలను నెరవేర్చుకోవడంలో ప్రాధాన్యత ఇస్తున్నారు.

### టాప్ కంపెనీల ప్రాజెక్టులు

సిటీ రియల్ ఎస్టేట్ మార్కెట్ గ్రోత్‌లో పెద్ద పెద్ద రియాల్టీ కంపెనీలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. మన దేశం నుంచే కాదు ప్రపంచంలోని కంపెనీలు సైతం పెట్టుబడులు పెట్టేందుకు హైదరాబాద్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ఎల్ అండ్ టీ, షాపూర్ జీ పల్లోన్జీ, లోధా బిల్డర్స్, ప్రెస్టిజ్ గ్రూప్, ఎస్ఎంఆర్ హోల్డింగ్, రాంకీ గ్రూప్, ఫోనిక్స్ గ్రూప్, సైబర్ సిటీ బిల్డర్స్ అండ్ డెవలపర్స్, డీఎల్ఎఫ్, వాసవి, సుమధుర, రాజపుష్ప లాంటి కంపెనీలు హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ మార్కెట్ ముఖచిత్రాన్ని మార్చేశాయి. చాలా ఏళ్లుగా రియల్ ఎస్టేట్ మార్కెట్ లో కొత్త కొత్త బిల్డర్లు తెరపైకి వస్తుండగా కొందరు కనుమరుగయ్యారు. ఎప్పటికప్పుడు కస్టమర్లకు అభిరుచులకు అనుగుణంగా, మార్కెట్‌లో డిమాండ్‌ను బట్టి ప్రాజెక్టులు చేపపడుతున్న బిల్డర్లకు ధోకా లేదు. మాల్స్, టౌన్ షిప్‌లు, హోటల్స్ , టెక్ పార్కులు, లగ్జరీ విల్లాల నిర్మాణాలతో కస్టమర్లను ఆకట్టుకుంటూ హైదరాబాద్ బిల్డర్లు అన్ని రాష్ట్రాల కంటే ముందు వరుసలో ఉన్నారు.

### భూముల వేలంతో పెరుగుతున్న డిమాండ్....

ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం భూముల వేలంతో మందగమనంలో ఉన్న రియల్ రంగానికి డిమాండ్‌ను తీసుకువస్తోంది. కోకాపేట్‌లో నిర్వహించిన భూములకు ఎకరం రూ. వంద కోట్ల రాబడి రావడంతో... దేశవ్యాప్తంగా హైదరాబాద్ భూములపై చర్చనీయాంశంగా మారింది. అదే విధంగా మోకీలా, తెల్లాపూర్, మేడిపల్లి వంటి నగరం చుట్టూరా భూములను విక్రయిస్తూ రియల్ రంగంలో హైదరాబాద్‌కు మరింత ఆదరణ తీసుకువచ్చేలా వేలం నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న భూముల వేలానికి అనూహ్య స్పందన రావడంతోపాటు, కొన్ని ప్రాంతాల్లో రికార్డు స్థాయి ధరలతో హైదరాబాద్ నగరానికి ఉన్న ఆఫర్డబులిటీ అనే ప్రత్యేకతను కోల్పోతుందని రియల్ వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా... హెచ్ఎండీఏ భూముల వేలం పరోక్షంగా రియల్ పెట్టుబడులను ఆకర్షిస్తోందని ఆశాభావం చేసేవారు ఉన్నారు. మొత్తానికి హైదరాబాద్ కేంద్రంగా రియల్ రంగంపై మందగమన ప్రభావం లేకుండా జరుగుతున్న క్రయవిక్రయాలు ఇక్కడ భూములకు ఉన్న డిమాండ్ స్పష్టం అవుతుంది.









# లేక్ వ్యూ ప్రాజెక్టుతో వాసవి గ్రూప్

**వాసవి సరోవర్ ప్రత్యేకతలు...**

- **విస్తీర్ణం** 21.48 ఎకరాలు
- **11 టవర్లు** ఒక్కో టవర్‌లో 2,530 ఫ్లాట్లు
- **టవర్ హైట్** 29 అంతస్తులు
- **ఫ్లాట్ల సైజ్** - 1280-2895 చదరపు అడుగులు
- **3 క్లబ్ హౌజులు**

## ఐటీ కారిడార్‌లో లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ వాసవి సరోవర్

## రేరా అనుమతులతో ఈ నెల 4న మార్కెట్ లోకి వస్తున్న భారీ ప్రాజెక్ట్

**విశాలభారతి, హైదరాబాద్:**

నిర్మాణ రంగంలో దూసుకుపోతున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వాసవి గ్రూప్ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఏడాదిన్నర కాలంలో భారీ ప్రాజెక్టులను మార్కెట్లకు తీసుకువచ్చిన ఈ సంస్థ, తాజాగా లేక్ వ్యూ లగ్జరియస్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టును లాంచ్ చేయనుంది. ఐటీ కారిడార్ కు సమీపంలో సుమారు 22 ఎకరాల విస్తీర్ణంలో హై రైజ్ ప్రాజెక్టును నిర్మిస్తోంది. నగరానికి నాలుగు వైపులా హై రైజ్ ప్రాజెక్టులు నిర్మిస్తూ సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేస్తుండగా... సరోవర్ పేరిట కొత్త ప్రాజెక్టును ఆవిష్కరించనుంది. హైటెక్ సిటీ, కూకట్ పల్లి మధ్యలో ఈ ప్రాజెక్టుని డెవలప్ చేస్తోంది. బడా ప్రాజెక్టుల నిర్మాణంలో ఏ మాత్రం రాజీ పడని వాసవి గ్రూప్ యునిక్ డిజైనింగ్, సువిశాలమైన విస్తీర్ణంలో, పర్యావరణాన్ని ఆస్వాదించేలా భారీ క్లబ్ హౌసెస్ తో ప్రాజెక్టును నిర్మిస్తోంది.

### స్పెషల్ అట్రాక్షన్‌గా స్కై విల్లాలు..

**హైదరాబాద్ కేంద్రంగా విల్లా ప్రాజెక్టులకు ఉన్న డిమాండ్‌ను దృష్టి ఉంచుకుని వినూత్నమైన స్కై విల్లాలను అందుబాటులోకి తీసుకురానుంది. మొత్తం 85 స్కై విల్లాలు, 74 అపార్ట్ విల్లాలతో ఫేజ్ జనాలకు, లగ్జరీ లివింగ్ లైఫ్‌ను కోరుకునేవారికి అనువుగా ప్రాజెక్టును చేపట్టనున్నారు. దీంతోపాటు విలాసవంతమైన జీవనానికి అనుగుణంగా మూడు క్లబ్ హౌజెస్, చిల్డ్రన్ స్పేస్, పార్కులతో ప్రాజెక్టును డెవలప్ చేస్తోంది.**

హైదరాబాద్ లో స్పేసిషియస్ లేక్ వ్యూ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీగా వాసవి సరోవర్ నిలవనుంది. 21. 48 ఎకరాల్లో నిర్మాణంలో ఉండగా, 29 అంతస్తుల 11 టవర్లను డిజైన్ చేసింది. ఒక్కో టవర్‌లో 2500 ఫ్లాట్లు, చక్కటి వాతావారణంతో ఐటీ కారిడార్‌కు సమీపంలో ఈ ప్రాజెక్టును చేపట్టింది. డబుల్, త్రిపుల్, క్వాడ్రపుల్ బెడ్రూం ఫ్లాట్లను 1280 చదరపు అడుగుల నుంచి గరిష్ఠంగా 2,895 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ఫ్లాట్‌ను నిర్మిస్తున్నారు.

స్ట్రాటజిక్ లొకేషన్ అయిన కూకట్పల్లిలో వాసవి సరోవర్ ఆరంభం కావడం వల్ల ఇందులో నివసించేవారికి సూపర్ మార్కెట్లు, షాపింగ్ మాళ్లు, రెస్టారెంట్లు, స్కూళ్లు, కాలేజీలు, ఆస్పత్రులన్నీ అత్యంత సమీపంలో ఉంటాయి. ఇక్కడ్నుంచి ముంబై హైవే కేవలం రెండు కిలోమీటర్లే. రెండున్నర కిలోమీటర్లలో మూసాపేట్ మరియు 3 కిలోమీటర్లలో కూకట్ పల్లి మెట్రో స్టేషన్లు ఉంటాయి. ఇక్కడ్నుంచి హైటెక్ సిటీ, రహేజా మైండ్ స్పేస్, గచ్చిబౌ లి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్టు వంటి ప్రాంతాలకు సులువుగా చేరుకోవచ్చు. వాసవి సరోవర్ నుంచి అమీర్ పేట్, పంజాగుట్ట, సెక్రటేరియట్, సికింద్రాబాద్లకు ఈజీగా రాకపోకల్ని సాగించొచ్చు. టీఎస్ రెరా అనుమతి గల ఈ ప్రాజెక్టును టాప్ ఆర్కిటెక్టులు డిజైన్ చేశారు. ప్రతి ఫ్లాటుకు గాలీ వెలుతురు ధారాళంగా వస్తుంది. స్వచ్ఛమైన వెలుతురు రావడం వల్ల నివాసితులు జీవనాన్ని ఆనందంగా గడపొచ్చు.








# అందుబాటు ధరల్లో ఓపెన్ ప్లాట్లు

## బ్రోచర్ ఆవిష్కరించిన డీఆర్ఆర్ గ్రూప్

**విశాలభారతి, హైదరాబాద్ :**

రియల్ ఎస్టేట్ రంగంలో ప్రముఖ డెవలపర్స్ డీఆర్ఆర్ గ్రూప్ హైదరాబాద్ నగరంలో మరో ప్రతిష్టాత్మక వెంచర్‌ను మార్కెట్లోకి తీసుకు వచ్చింది. నూతన ప్రాజెక్టుకు సంబంధించిన బ్రోచర్‌ను గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ మిర్యాల రాఘవరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుభద్ర నరేంద్ర రావు, చీటి మధుసూదన్ రావు DRR గ్రూప్ చైర్మన్ డాక్టర్ దాసరి రంగారావు జ్యోతి ప్రజ్వలన చేసి అట్టహాసం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్‌లో తనదైన శైలిలో సేవలు అందిస్తూ కంఫెనీ ఉన్నతికి తోడ్పడుతున్న మార్కెటింగ్ టీమ్ హెడ్స్‌ను కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్స్ దాసరి రంగారావు సత్కరించారు. నాగోల్ మెట్రో స్టేషన్ సమీపంలోని డీఆర్ఆర్ కార్యాలయంలో అట్టహాసంగా బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఆర్ఆర్ గ్రూప్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దాసరి రంగారావుగారు మాట్లాడుతూ... డీటీసీపీ, రేరా అనుమతులతో సుభద్ర నిలయం పేరిట నూతన వెంచర్‌ను ప్రారంభిస్తున్నట్లుగా తెలిపారు. వరంగల్ హైవేలో ఆలేరు టౌన్ నందు నూతన వెంచర్ అందుబాటులోకి వచ్చిందన్నారు. కంఫెనీ తమ కస్టమర్లకు ఉన్నతమైన సేవలందిస్తూ కస్టమర్ల విశ్వాసాన్ని పొందుతున్నామని పేర్కొన్నారు. అనంతరం సుభద్ర నరేంద్ర రావు మాట్లాడారు. డీఆర్ఆర్ గ్రూప్ నూతన వెంచర్‌ను ఆలేరు టౌన్‌లో తక్షణమే ఇంటిని నిర్మించుకునేలా ప్లాట్లను అభివృద్ధి చేస్తుందన్నారు. కస్టమర్ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చే విధంగా వెంచర్లను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన మిర్యాల రాఘవరావు మాట్లాడుతూ హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. అభివృద్ధిలో రియల్ ఎస్టేట్ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నది. పెట్టుబడిపై మంచి రాబడిని కోరుకునేవారికి అనువుగా డీఆర్ఆర్ గ్రూప్ ప్రాజెక్టులను డెవలప్ చేస్తోంది. కస్టమర్లకి నమ్మకంతో కూడిన సేవలను అందిస్తుండగా... ఈ గ్రూప్ వెంచర్‌లో ప్లాట్లను తక్కువ ధరకు అందిస్తుండటం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జీఎం రమేష్, తోట పాండు (బాబి), మార్కెటింగ్ డైరెక్టర్స్ వీవీ సుబ్బారావు, శ్రీనివాసరావు, నాగ కిషోర్, వెంకట రెడ్డి, ఆఫీసు సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనకు టీఎస్ రేరా శ్రీకారం

**ఫిర్యాదులపై వర్చువల్ హియరింగ్ సేవలు**

**తాజాగా మరో మూడు సంస్థలకు రేరా నోటీసులు**


**విశాలభారతి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ దూకుడు పెంచింది. నిబంధనలకు విరుద్ధంగా, రేరా అనుమతులు పొందని ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో నూతన చైర్మన్‌గా సత్యనారాయణ నియామకం తర్వాత సంస్కరణలను అమలు చేస్తూనే... నిబంధనలను అతిక్రమించిన ప్రాజెక్టులపై ఫోకస్ చేశారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో దూసుకుపోతున్న హైదరాబాద్ నగరంలో రేరా నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడం, ఫిర్యాదులపై తక్షణమే విచారణ చేపట్టేందుకు వీలుగా వర్చువల్ హియరింగ్ విధానాన్ని అమలు చేయనుంది. ఫిర్యాదుదారులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా, తక్షణ న్యాయ సేవలను పొందేందుకు వీలుపడేలా ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లుగా టీఎస్ రేరా వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే రేరా సభ్యుల నియామాకం పూర్తి స్థాయిలో జరగడంతో... సంస్కరణలను అమలు చేయడంపై దృష్టి పెట్టినట్లుగా తెలిసింది.

**మూడు సంస్థలకు రేరా నోటీసులు...**

నిబంధనలు పాటించకుండా, మోసపూరిత ప్రకటనలతో కస్టమర్లను ఆకట్టుకునే రియల్ కంపెనీలపై దృష్టి సారించిన రేరా ఇప్పటివరకు పలు సంస్థలకు నోటీసులు జారీ చేసి, 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని గడువు విధించింది. తాజాగా మరో మూడు నిర్మాణ సంస్థలకు నోటీసులిచ్చింది. ఆ జాబితాలో యాదాద్రి, ఆలేరు సమీపంలో రేరా రిజిస్ట్రేషన్ లేకుండా శ్రీ లక్ష్మి నరసింహ కంట్రీ-3 పేరిట ఓపెన్ ప్లాట్లను విక్రయిస్తున్న నాని డెవలపర్స్‌తోపాటు, ఆర్నా ఇన్ ఫ్రా డెవలపర్స్, అరణ్య పేరిట ఓపెన్ ప్లాట్లను విక్రయించే అష్యూర్డ్ ప్రాపర్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు షోకాజ్ నోటీసులు అందించింది.

TS RERA
TELANGANA STATE REAL ESTATE REGULATORY AUTHORITY

## ఉస్తాద్ భగత్ సింగ్ బర్త్ డే స్పెషల్ పోస్టర్



ఈరోజు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా పవన కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' మేకర్స్ కొత్త పోస్టర్ ని విడుదల చేశారు. ఖాకీ చొక్కా, గళ్ళ లుంగీ ధరించి, స్పోర్ట్స్ షేడ్స్‌తో పవన్ కళ్యాణ్ మాస్ స్వాగ్ పోస్టర్‌లో చూడవచ్చు. మాస్ పల్స్ తెలిసిన దర్శకుడు హరీష్ శంకర్ ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ ని మునుపెన్నడూ లేని మాస్ క్యారెక్టర్ లో చూపిస్తున్నారు. పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ రక్తంతో తడిచిన కత్తి పట్టుకుని వుండగా, అతని వెనుక కొంత మంది వ్యక్తులు నిలబడి ఉన్నారు. ఈ ప్రత్యేకమైన రోజున ఇది అభిమానులకు బిగ్ ట్రీట్ ఇచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మేకర్స్ ముందుగా అనౌన్స్ చేసినట్లు ఈ నెల 5 నుండి సినిమా షూటింగ్ ని తిరిగి ప్రారంభించనున్నారు.

## హరి హర వీర మల్లు బర్త్ డే స్పెషల్ పోస్టర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న, క్రిష్ జాగర్లమూడి రచించి, దర్శకత్వం వహిస్తున్న భారీ హిస్టారికల్ డ్రామా 'హరి హర వీర మల్లు' నుంచి అద్భుతమైన బహుమతి లభించింది. ఏ దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మెగా సూర్య ప్రొడక్షన్ పై ఏఎమ్ రత్నం ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం నుండి అద్భుతమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో కూడిన ఒక కొత్త పోస్టర్ ఈరోజు విడుదలైంది. శక్తిమంతమైన పోస్టర్‌లో గడ్డంతో ఉన్న పవన్ కళ్యాణ్ ఎరుపు సాంప్రదాయ దుస్తులు, నలుపు పైజామా ధరించి ఉన్నారు. ఆయన చేతిలో దెబ్బలు తిన్న శత్రువులు నేల మీద పడి ఉండటం, మట్టి దుమ్ము లేవడం మనం గమనించవచ్చు. ఈ చిత్రానికి 'ది లెజెండరీ హీరోయిక్ అవుట్‌లా' అని ఉప శీర్షికను జోడించి, 'హ్యాపీ బర్త్ డే పవన్ కళ్యాణ్ గారూ' అని చిత్ర బృందం శుభాకాంక్షలు తెలిపింది. నేపథ్య సంగీతం పోస్టర్ ను మరింత శక్తిమంతంగా మార్చింది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ మరియు మలయాళ భాషల్లో విడుదల కానున్న ఈ పాన్‌ఇండియన్ చిత్రం 17వ శతాబ్దానికి చెందిన చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన ఒక వ్యక్తి కథను చెబుతుంది. ఈ బహుభాషా చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తోంది. మొఘలులు మరియు కుతుబ్ షాహీ రాజుల కాలం నాటి కథాంశంతో రూపొందుతోన్న ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగించనుంది.



## ఓజీ నుంచి ఫస్ట్ గ్లింప్స్ హంగ్రీ చీతా విడుదల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భారీ యాక్షన్ డ్రామా 'ఓజీ' కోసం దర్శకుడు సుజీత్ తో చేతులు కలిపారు. ఆస్కార్ గెలుపొందిన ఆర్ఆర్ఆర్ చిత్రాన్ని నిర్మించిన ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అర్జున్ దాస్, శ్రీయా రెడ్డి, ప్రకాష్ రాజ్ వంటి భారీ తారాగణం ఉన్న ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. ప్రముఖ హిందీ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతి నాయకుడి పాత్ర పోషిస్తున్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని, ఈ చిత్రం నుండి ఈ రోజు అదిరిపోయే గ్లింప్స్ ని విడుదల చేశారు. దర్శకుడు సుజీత్, స్వరకర్త ఎస్ థమన్, నిర్మాత డీవీవీ దానయ్య తనయుడు కళ్యాణ్ దాసరి అభిమానులతో కలిసి గ్లింప్స్ ని వీక్షించారు. పెద్ద తెరపై తమ అభిమాన హీరోని చూడటం కోసం అభిమానులు తరలిరావడంతో థియేటర్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ గ్లింప్స్ పవన్ కళ్యాణ్ అభిమానులను సంతృప్తి పరిచిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. హంగ్రీ చీతా నటుడు అర్జున్ దాస్ వాయిస్‌ఓవర్‌తో పవన్ కళ్యాణ్ పాత్రను ప్రేక్షకులకు పరిచయం చేస్తూ ప్రారంభమవుతుంది. "పదేళ్ల క్రితం బొంబాయిలో వచ్చిన తుఫాను గుర్తుందా?. అది మట్టి, చెట్లతో పాటు సగం ఊరిని ఊడ్చేసింది. కానీ వాడు నరికిన మనుషుల రక్తాన్ని మాత్రం ఇప్పటికీ ఏ తుఫాను కడగలేకపోయింది. అదొక భయంకరమైన రక్తపు స్నానం. అలాంటోడు మళ్ళీ తిరిగి వస్తున్నాడు అంటే.. అతను సైతాను అవుతాడు" అంటూ ఒక్క డైలాగ్ తో పవన్ కళ్యాణ్ పాత్ర ఏ స్థాయిలో ఉండబోతుందో చెప్పారు. పవన్ కళ్యాణ్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లో చూపిస్తూ, ఓజీ చిత్రం యాక్షన్ ప్రియులను కనువిందు చేయనుంది. స్లోమోషన్ షాట్ లు, స్టైలిష్ సినిమాటోగ్రఫీ, బలమైన కథా నేపథ్యం, ఎస్ థమన్ అద్భుతమైన సంగీతంతో పవన్ కళ్యాణ్‌కి అభిమానిగా దర్శకుడు సుజీత్ అందించే సంపూర్ణ నివాళిగా ఈ సినిమా నిలవనుంది. ఈ 99 సెకన్ల గ్లింప్స్ ఇంకాసేపు ఉంటే బాగుండు అనే భావనను మనకు కలిగిస్తుంది.



## ఖుషి తొలి రోజే 30.1 కోట్లు

టాలీవుడ్ లేటెస్ట్ సూపర్ హిట్ మూవీ ఖుషి డే వన్ వసూళ్లు సర్ ప్రైజ్ చేస్తున్నాయి. విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన ఈ సినిమా నిన్న ప్రేక్షకుల ముందుకొచ్చింది. లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా అందరినీ ఆకట్టుకున్న ఈ సినిమా వసూళ్లు షో బై షో పెరుగుతూ తొలి రోజు ప్రపంచ వ్యాప్తంగా 30.1 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించాయి. విజయ్ కెరీర్ లో ఇలా తొలి రోజు ఇంత భారీ వసూళ్లు రావడం ఇదే తొలిసారి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో దర్శకుడు శివ నిర్వాణ రూపొందించిన ఖుషి మూవీ ఫస్ట్ షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఇలాంటి క్లీన్ లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీ ఇటీవల కాలంలో రాలేదనే ప్రశంసలు ఈ మూవీకి దక్కాయి. పాజిటివ్ టాక్ రావడంతో యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ సినిమాకు వెళ్తున్నారు. ఉదయం నుంచి షోస్ చూస్తే ఫస్ట్ షో కు ఫ్యామిలీస్ తో ప్రతి చోటా హౌస్ ఫుల్స్ కనిపించాయి. నైజాం ఏరియాతో పాటు వైజాగ్ ఇతర ఏపీ సిటీస్ లో ఖుషికి సూపర్బ్ ఓపెనింగ్స్ వచ్చాయి. ఇక యూఎస్ బాక్సాఫీస్ వద్ద ఖుషి జోరు కనిపిస్తోంది. లేటెస్ట్ అప్ డేట్ ప్రకారం ఈ సినిమా యూఎస్ బాక్సాఫీస్ వద్ద 8 లక్షల డాలర్స్ కలెక్షన్స్ అందుకుంది. వన్ మిలియన్ మార్క్ వైపు వేగంగా పరుగులు పెడుతోంది. ఖుషికి ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణ చూస్తుంటే...మరిన్ని సర్ ప్రైజింగ్ బాక్సాఫీస్ నెంబర్స్ సాధిస్తుందని అనుకోవచ్చు.

## కూనూర్‌లో 'హాయ్ నాన్న' కొత్త షూటింగ్ షెడ్యూల్



నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం నూతన దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వంలో 'హాయ్ నాన్న' అనే పాన్ ఇండియా చిత్రం చేస్తున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తున్నారు. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో నాని కూతురుగా బేబీ కియారా ఖన్నా కనిపించనుంది. తాజాగా ఈ చిత్రం కొత్త షూటింగ్ షెడ్యూల్ కూనూర్ పచ్చని అందాలలో ప్రారంభమైయింది. నాని లొకేషన్ నుండి 'హాయ్' చెబుతూ ఎక్సోటిక్ లొకేషన్‌ను ఎంజాయ్ చేస్తూ కనిపించారు. 'హాయ్ నాన్న' మ్యూజికల్ ఫెస్ట్ కోసం సిద్ధంగా ఉండండి. త్వరలోనే ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభం కానున్నాయి. మేకర్స్ గతంలో విడుదల చేసిన ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. గ్లింప్స్ నేషనల్ వైడ్ గా మంచి బజ్ ని క్రియేట్ చేసింది.

## డైరెక్టర్ ఆర్ చంద్రూ భారీ పాన్ ఇండియా మూవీ



ఈగ, బాహుబలి వంటి స్ట్రైట్ తెలుగు చిత్రాలతో టాలీవుడ్ లో గుర్తింపు తెచ్చుకున్నారు కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్. ఆయన నటించిన ప్రతి కన్నడ మూవీ తెలుగులో డబ్ అయి రిలీజ్ అవుతుంటుంది. కిచ్చా సుదీప్ రీసెంట్ పాన్ ఇండియా మూవీ విక్రాంత్ రోణ తెలుగులోనూ మంచి విజయాన్ని సాధించింది. ఇవాళ కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా ఆయన మరో కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ అయ్యింది. టాలెంటెడ్ డైరెక్టర్ ఆర్ చంద్రూ ఈ సినిమాను రూపొందించబోతున్నారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ చిత్రాల కథా రచయిత వి విజయేంద్ర ప్రసాద్ ఈ సినిమాకు స్క్రిప్ట్ సూపర్ విజన్ చేస్తుండటం విశేషం. కన్నడలో పలు సూపర్ హిట్ చిత్రాలను రూపొందించిన ఆర్ సీ స్టూడియోస్ సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తోంది. ఆర్ చంద్రూ, కిచ్చా సుదీప్ కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమా ప్రేక్షకులను మెస్మరైజ్ చేసే మేకింగ్ తో తెరపైకి రాబోతోంది. త్వరలో ఈ సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు. కిచ్చా సుదీప్, ఆర్ చంద్రూ మూవీకి సంబంధించిన ఇతర వివరాలు త్వరలో తెలియచేయనున్నారు.

## చిన్న గౌనులో ప్రగ్యా

టాలీవుడ్ మోస్ట్ గ్లామరస్ బ్యూటీగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న అందాల భామ ప్రగ్యా జైశ్వాల్. ఈ బ్యూటీ మిర్చిలాంటి కుర్రాడు సినిమాతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. వరుణ్ తేజ్ తో చేసిన కంచె మూవీ ప్రగ్యాకి నటిగా మంచి గుర్తింపు తీసుకొచ్చింది. అయితే తరువాత ఆమెకి మళ్ళీ ఆ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చే పాత్రలు పడలేదని చెప్పాలి. ఎక్కువగా గ్లామర్ రోల్స్ కి పరిమితం అయ్యింది. మనోజ్ తో గుంటూరోడు, నక్షత్రం, జయ జానకి నాయకా, ఆచారి అమెరికా యాత్ర లాంటి సినిమాలలో ప్రగ్యా జైశ్వాల్ హీరోయిన్ గా నటించింది. అయితే ఇవేవీ కూడా ఆమెకి సక్సెస్ ని అందించలేదు. చివరిగా బాలకృష్ణకి జోడీగా అఖండ సినిమాలో ప్రగ్యా జైశ్వాల్ నటించింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. అయితే హీరోయిన్ గా ప్రగ్యా జైశ్వాల్ కెరియర్ కి మాత్రం ఏ విధంగా ఉపయోగపడటం లేదు. ప్రస్తుతం చేతిలో చెప్పకోదగ్గ ఆఫర్స్ అయితే లేవు. కానీ ఈ బ్యూటీ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ముఖ్యంగా ఇన్ స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా తన హాట్ ఫోటోలని షేర్ చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలని లక్షల్లో నెటిజన్లు చూస్తూ ఉంటారు. ఎలాంటి సంకోచం లేకుండా హాట్ హాట్ కాస్ట్యూమ్స్ తో ప్రగ్యా జైశ్వాల్ కుర్రకారుకి వినోదం అందిస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి అదిరిపోయే ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో సందడి చేస్తోంది. వైట్ కలర్ షార్ట్ స్కర్ట్ వేసుకున్న ఈ అమ్మడు థైస్ అందాలు చూపిస్తూ చిలిపి చిరునవ్వుతో కుర్రాళ్ళ మనసులు కొల్లగొడుతోంది. కవ్వించే అందాలతో కనువిందు చేస్తోన్న ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.